www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను


ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -334 బుధవారం 11 మార్చి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## చైనా పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్



**ఎఫ్‌డీఐపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం**

**చైనా సహా సరిహద్దు దేశాల నుంచి సడలింపు**

**నిబంధనల సవరణకు కేబినెట్ ఆమోదం**

న్యూఢిల్లీ,**మార్చి 10 ప్రజావినికిడి**

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌తో సరిహద్దు పంచుకునే దేశాల నుంచి వచ్చే విదేశీ ప్రత్యేక్ష పెట్టుబడులపై అమల్లో ఉన్న నిబంధనలను కేంద్రం కొంతవరకు సడలించింది. మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ నిర్ణయంతో చైనా సహా పలు పొరుగు దేశాల పెట్టుబడులపై అమల్లో ఉన్న కొన్ని పరిమితులు సవరించారు. 2020లో అమల్లోకి తీసుకువచ్చిన ప్రెస్ నోట్--3 నిబంధనల్లో కేంద్రం మార్పులు చేసింది.**మిగతా 2లో...**

## దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

**ఏకంగా రూ. 8.8 లక్షల కోట్లతో ఆరు భారీ ప్రాజెక్టులు**

**జల్ జీవన్ మిషన్ పొడింపునకు మరో రూ.8.7 లక్షల కోట్ల**

**అంతర్జాతీయ విమానాశ్రయంగా మధురై ఎయిర్‌పోర్టు**

**రూ.2,905 కోట్లతో సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ ఫోర్‌లేన్ రోడ్డు**

**రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియామధ్య 5 లైన్ల రహదారి**

**కేంద్ర కేబినేట్ వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్**

2లో.



## గ్రామ పంచాయతీలకు శాశ్వత భవనాలు

**తెలంగాణ టూరిజాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి**

**అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కోర్సులు**

**: ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



**హైదరాబాద్‌మార్చి 10 ప్రజావినికిడి**

రాబోయే మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో గ్రామపంచాయతీలన్నింటికీ శాశ్వత భవనాలు నిర్మించాలనీ, ఆ మేరకు పంచాయతీరాజ్ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం వివేక్‌లతో కలిసి శాఖల వారీగా ప్రీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు.

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ విధానంపై సుప్రీంకోర్టులో విచారణ

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసిన సర్వోన్నత న్యాయస్థానం**

**రిజర్వేషన్ల ప్రయోజనాలు కొందరికే అందుతున్నాయని పిటిషన్‌లో ఆరోపణ**

**ఎస్సీ, ఎస్టీ వర్గాల్లోనే 'కులంలో కులం' ఏర్పడుతోందన్న పిటిషనర్ వాదన**

న్యూఢిల్లీ,**మార్చి 10 ప్రజావినికిడి**

షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) రిజర్వేషన్లలో 'క్రీమీలేయర్' విధానాన్ని అమలు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై సుప్రీంకోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. ఈ పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది.సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని జస్టిస్ ఆర్. మహదేవన్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది.**మిగతా 2లో...**



## ప్రజా సమస్యలపై అసెంబ్లీలో నిలదీస్తాం

**ఆరు గ్యారంటీలపై చట్టబద్ధతకు ప్రయివేటు బిల్లు**

**వెలుగుమట్ల, మూసీ బాధితుల తరపున పోరాడుతాం : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో కేటీఆర్**



**గండిపేటమార్చి 10 ప్రజావినికిడి**

ఆరు గ్యారంటీలకు ఇచ్చిన హామీ ప్రకారం చట్టబద్ధత కల్పించేందుకు ఈ అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ తరఫున ఒక ప్రయివేటు మెంబర్ బిల్లును ప్రవేశపెట్టనున్నట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిలదీస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం శాసనసభలోనూ మంద బలంతో బుల్డోజర్ టాక్టిక్స్ ప్రయోగిస్తున్నదని ఆరోపించారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీని తమ పార్టీ నుంచి పోయిన వ్యక్తికి ఇచ్చారని, ఒక్క సెలెక్ట్ కమిటీ, స్టాండింగ్ కమిటీ, పిటిషన్స్ కమిటీ, ఇలా డిప్యూటీ స్పీకర్ కూడా శాసనసభలో లేరని అన్నారు. శాసనసభ, శాసనమండలి సమావేశాల్లో అబద్ధాలను, అసత్యాలను మాట్లాడుతూ అంకెలను తారుమారు

## గ్యాస్ సంక్షోభం..

**'ఎస్మా' ప్రయోగించిన కేంద్రం**

**గృహ అవసరాలకే తొలి ప్రాధాన్యమని వెల్లడి**

**హోటళ్లకు షాక్ ఇస్తూ కేంద్రం సంచలన నిర్ణయం**

**దేశవ్యాప్తంగా పలు నగరాల్లో మూతపడనున్న హోటళ్లు!**

న్యూఢిల్లీ,**మార్చి 10 ప్రజావినికిడి**

దేశవ్యాప్తంగా ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రం కావడంతో కేంద్ర ప్రభుత్వం అత్యవసర చర్యలకు ఉపక్రమించింది. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో ప్రపంచ ఇంధన సరఫరాలో ఏర్పడిన అంతరాయాల కారణంగా కమర్షియల్ ఎల్‌పీజీ కొరత **మిగతా 2లో...**



## ప్రత్యేకాధికారుల పాలనలోకి మున్సిపాలిటీలు, కార్పోరేషన్లు

**ఎపి ప్రభుత్వం ఆదేశాలు జారీ**

**అమరావతి,మార్చి 10 ప్రజావినికిడి**ఏపీ వ్యాప్తంగా 11 మున్సిపల్ కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలు, నగరపంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. 6 నెలలు లేదా ప్రజాప్రతినిధులు ఎన్నికయ్యేవరకు ప్రత్యేక అధికారులు పాలన సాగించనున్నారు. ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి రానుంది. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కడప, కర్నూలు, అనంతపురం, ఒంగోలు, విజయనగరం, మచిలీపట్నం, చిత్తూరు కార్పొరేషన్లలో ప్రత్యేక అధికారుల పాలన సాగనుంది. ఈ మేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్‌కుమార్ నోటిఫికేషన్ జారీ చేశారు.

## ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌కు ట్రంప్ వార్నింగ్


**ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా మొజ్తబా ఖమేనీ నియామకం**

**ఈ నిర్ణయంపై తీవ్రంగా స్పందించిన డొనాల్డ్ ట్రంప్**

**"అతను ప్రశాంతంగా జీవించలేడు" అంటూ ఘాటు హెచ్చరిక**

**నియామకంలో తన ప్రమేయం ఉండాల్సిందని వ్యాఖ్య**

**పెరుగుతున్న అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు**



2లో.

## అవిశ్వాస రగడ

**లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం**

**జగదంబికా పాల్ ప్రత్యేక స్పీకర్‌గా విధులు**

**చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపి జావెద్**

**కాంగ్రెస్ సంప్రదాయాలు పాటించడం లేదన్న కిరణ్ రిజిజు**

**నెహ్రూను తిట్టేవారు ఆయనను జపిస్తున్నారంటూ ప్రియాంక ఎదురుదాడి**

న్యూఢిల్లీ,**వమార్చి 10 ప్రజావినికిడి**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం గురించి లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ



ప్రారంభమైంది. ఈ చర్చ కోసం పది గంటల సమయం కేటాయించారు. అనంతరం తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నారు. స్పీకర్ ఓం బిర్లా నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ఆయన అధికార పార్టీ భాష మాట్లాడుతున్నారని తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ ఆరోపించారు.**మిగతా 2లో...**

## వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**త్వరలో ఎంజీఎం హాస్పిటల్ ప్రారంభం**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన**

**యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు**

**వరంగల్ నగరాభివృద్ధిపై జిల్లా ప్రజాప్రతినిధులు**

**మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష**



## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ విధానంపై సుప్రీంకోర్టులో విచారణ

**మొదటి పేజీ తరువాయి**

ఇదే తరహా అభ్యర్థనతో ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న మరో పిటిషన్‌తో ఈ వ్యాజ్యాన్ని జత చేసింది. మాజీ బ్యూరోక్రాట్ జ్ఞానేంద్ర కుమార్ ఖరే ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్‌ను అమలు చేయకపోవడం ఏకపక్షమని, రాజ్యాంగ విరుద్ధమని, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ఉల్లంఘించడమేనని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ వర్గాల్లోని ఉన్నత వర్గాలకే పదేపదే అందుతున్నాయని, దీనివల్ల ఆ వర్గాల్లోనే 'కులంలో కులం' ఏర్పడుతోందని పిటిషనర్ వాదించారు. దీని ఫలితంగా అత్యంత వెనుకబడిన నిరుపేదలు అవకాశాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దేందుకే రిజర్వేషన్లు ఉద్దేశించినవని, అవి శాశ్వత హక్కుగా మారకూడదని పిటిషన్‌లో తెలిపారు. ఓబీసీలకు క్రీమీలేయర్ విధానాన్ని ప్రవేశపెట్టిన ఇంద్రా సహానీ కేసు తీర్పును కూడా ఇందులో ప్రస్తావించారు. ఎస్సీ, ఎస్టీలలో ఉప వర్గీకరణ రాజ్యాంగబద్ధమేనని, వారికి క్రీమీలేయర్ వర్తింపజేయవచ్చని ఇటీవల ఓ రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును కూడా పిటిషనర్ ఉటంకించారు. రిజర్వేషన్ల ఫలాలు సమాజంలోని అత్యంత వెనుకబడిన వర్గాలకు చేరేలా చూడటానికి క్రీమీలేయర్ గుర్తింపు, మినహాయింపు కోసం ఒక యంత్రాంగాన్ని రూపొందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని ఆయన కోరారు.

## ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌కు ట్రంప్ వార్నింగ్

**న్యూఢిల్లీ, మార్చి 10 ప్రజావినికిడి**

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తారస్థాయికి చేరాయి. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా ఎంపికైన మొజ్తబా ఖమేనీని లక్ష్యంగా చేసుకుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. "అతను ప్రశాంతంగా జీవించగలడని నేను అనుకోవడం లేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మృతి తర్వాత ఆయన కుమారుడైన 56 ఏళ్ల మొజ్తబా ఖమేనీని కొత్త అధినేతగా ఎన్నుకున్నారు. ఈ నిర్ణయంపై ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇరాన్ ఈ నాయకుడిని ఎన్నుకోవడంపై నేను సంతోషంగా లేను. అతను ప్రశాంతంగా బతకలేడు" అని స్పష్టం చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ నియామక ప్రక్రియలో వెనెజువెలా తరహాలోనే తన ప్రమేయం కలిగి ఉండాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాదు, ఖమేనీ విధానాలు గత పాలకుల మాదిరే కొనసాగితే ఐదేళ్లలో మరో యుద్ధం తప్పదని ట్రంప్ హెచ్చరించారు. "ఆ పదవిలో కొనసాగాలంటే అతను మా అనుమతి తీసుకోవాలి. లేకపోతే ఎక్కువ కాలం ఉండలేడు" అని ఓ ఇంటర్వ్యూలో ట్రంప్ వ్యాఖ్యానించారు.

## గ్రామ పంచాయతీలకు శాశ్వత భవనాలు

ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ స్థలాలు అందుబాటులో ఉన్నచోట తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. పట్టణాల్లో రహదారులపై చంటి బిడ్డలను ఎత్తుకుని యాచక వృత్తి కొనసాగిస్తున్న వారిని గుర్తించి శిశువిహార్‌లో ఆశ్రయం కల్పించాలని ఆదేశించారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లల్లో ఉపాధి కల్పించే కోర్సులు ప్రారంభించాలని సూచించారు. క్యూర్, ప్యూర్ రేర్ పాలసీకనుగుణంగా వచ్చే పరిశ్రమలకు అవసరమయ్యే నిపుణులను తయారు చేయాలన్నారు. ఇందుకోసం పరిశ్రమలు స్కిల్ యూనివర్సిటీతో అనుసంధానం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారా మాత్రమే జరగాలన్నారు. ఐటీడీఏలు పూర్తిస్థాయిలో సహకారం అందించడం ద్వారా వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆ శాఖ అధికారులను భట్టి ఆదేశించారు.

## ప్రజా సమస్యలపై అసెంబ్లీలో నిలదీస్తాం

**మొదటి పేజీ తరువాయి**

చేస్తూ శాసనసభ సమావేశాలను తూతూమంత్రంగా నిర్వహిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల్లో వ్యవహరించాల్సిన తీరుపై మంగళవారం రంగారెడ్డి జిల్లా గండిపేటలోని గోల్కొండ రిసార్ట్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఓరియంటేషన్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.. ఈసారి కాంగ్రెస్ పెడుతున్న బడ్జెట్‌కు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. వారి హామీల అమలు వైఫల్యాన్ని, మోసాన్ని ఎండగట్టేందుకు ఈ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపైన చర్చించామని చెప్పారు. పార్టీ సీనియర్ నేతలు మధుసూదనాచారి, బండ ప్రకాష్, హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, సబితా ఇంద్రారెడ్డితోపాటు ప్రొఫెసర్ నాగేశ్వర్ బడ్జెట్ సమావేశాల్లో వ్యవహరించాల్సిన తీరు, బడ్జెట్‌లో అధ్యయనం చేయాల్సిన అంశాలపై వివరించినట్టు తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు మొదటి క్యాబినెట్‌లో చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కిందన్నారు. అందుకే ఈ సమావేశాల్లో ఆరు గ్యారంటీల అమలుపై తాము ఒక ప్రయివేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. దీనికి ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా అసెంబ్లీలో ఏ కమిటీలను వేయడం లేదన్నారు. ఖమ్మంలో ప్రభుత్వ దాష్టీకం వల్ల ఇండ్లు కోల్పోయిన వెలుగుమట్ల, మూసీ బాధితులు, పేద దళిత, గిరిజనుల తరపున ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. 'రాహుల్ బంధు' కాకుండా.. రైతుబంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో ఢిల్లీకి కప్పం కట్టడానికి డబ్బులు లూటీ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

# గ్యాస్ సంక్షోభం..'ఎస్మా' ప్రయోగించిన కేంద్రం

**మొదటి పేజీ తరువాయి**

ఏర్పడింది. దీంతో వంట గ్యాస్ క్రమబద్ధమైన సరఫరాను నిర్ధారించడానికి కేంద్ర ప్రభుత్వం 'నిత్యావసర వస్తువుల చట్టం' (ఎస్మా)ను ప్రయోగించింది. పశ్చిమాసియాలోని కీలక ఇంధన రవాణా మార్గాల్లో తలెత్తిన ఆటంకాల ఫలితంగా.. బెంగళూరు, ముంబై, చెన్నై వంటి ప్రధాన నగరాల్లోని హాస్పిటాలిటీ రంగం ఇప్పుడు అకస్మాత్తుగా కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ల కొరతను ఎదుర్కొంటోంది. సరఫరా పునరుద్ధరించకపోతే కొన్ని రోజుల్లోనే హోటళ్లు మూతపడవచ్చని రెస్టారెంట్ అసోసియేషన్లు హెచ్చరిస్తున్నాయి.

### ఏమిటీ 'ఎస్మా' ఆర్డర్?

పెట్రోలియం మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆదేశాల ప్రకారం.. దేశంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆయిల్ రిఫైనరీలపై ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించింది. రిఫైనరీల్లో ఉత్పత్తి అయ్యే ప్రొపేన్, బ్యూటేన్ గ్యాస్ నిల్వలను కేవలం వంట గ్యాస్ తయారీకే వాడాలని, పెట్రోకెమికల్స్ తయారీకి మళ్లించకూడదని ప్రభుత్వం ఆదేశించింది. ఉత్పత్తి అయిన మొత్తం గ్యాస్‌ను కేవలం ప్రభుత్వ రంగ సంస్థలైన ఐఓసీ, బీపీసీఎల్, హెచ్ పీసీఎల్ లకు మాత్రమే విక్రయించాలని స్పష్టం చేసింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే ఎస్మా చట్టం కింద క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

### హోటళ్లు, రెస్టారెంట్లపై 'సిలిండర్' బాంబు!

గృహ అవసరాలకు ప్రాధాన్యమిస్తూ కమర్షియల్ గ్యాస్ సరఫరాపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. దీనివల్ల బెంగళూరు, చెన్నై, ముంబై వంటి నగరాల్లో కమర్షియల్ సిలిండర్ల సరఫరా నిలిచిపోవడంతో వందలాది హోటళ్లు మూతపడే స్థితికి చేరుకున్నాయి. దీంతో హోటళ్లను కూడా అత్యవసర సేవలుగా గుర్తించి గ్యాస్ సరఫరాను పునరుద్ధరించాలని హోటళ్ల అసోసియేషన్ వారు కోరుతున్నారు. దీనికి తోడు మార్చి 7 నుంచి గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర రూ.60, కమర్షియల్ సిలిండర్ ధర రూ.115 పెరగడం గోరుచుట్టుపై రోకలిపోటులా మారింది.

### హర్దీప్ పూరీ భరోసా..

కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ మాట్లాడుతూ.. దేశంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందవద్దని కోరారు. యుద్ధ ప్రభావిత ప్రాంతాల నుంచి కాకుండా, అమెరికా నుంచి దాదాపు 2.2 మిలియన్ టన్నుల గ్యాస్‌ను దిగుమతి చేసుకునేందుకు చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నామని, ఆ నిల్వలు ఇప్పటికే రావడం ప్రారంభించాయని ఆయన వెల్లడించారు.

# వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**హైదరాబాద్, మార్చి 10 ప్రజావినికిడి**

వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగాపని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా అభివృద్ధిపై దేవాదాయ, అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్‌ను అభివృద్ధి పరచాలన్న కృత నిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలులో వేగం పెంచాలని ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టిన వివిధ ప్రగతి పనులు వచ్చే జూన్ 2వ తేదీ కల్లా పూర్తి కావాలని, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించేందుకు నిర్విరామంగా పనిచేయాలని సూచించారు. భద్రకాళి ఆలయ అభివృద్ధి పనులు, భద్రకాళి చెరువు డీ సిల్టేషన్ అంశాలకు సంబంధించి ఆలయ మాడవీధులలో కృష్ణశిలతో నిర్మాణం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రకాళి చెరువు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఇన్ ఫాల్ అవుట్ ఫాల్ విషయంలో భూ సేకరణను వేగవంతం చేయాలన్నారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా శంకుస్థాపన చేసి గాలికి వదిలేసిన వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను పూర్తి చేశామని జూన్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు ఈ ఆసుపత్రి నిర్మాణ పనులు, ఆసుపత్రి సామగ్రి ఏర్పాటు, డాక్టర్ల నుంచి మొత్తం సిబ్బంది నియామకానికి సత్వరమే కార్యాచరణను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డుకు అదేవిధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. వరంగల్ పట్టణంలో 5,257 కోట్ల రూపాయిలతో చేపట్టే భూ గర్భ డ్రైనేజీ పనులకు సంబంధించి వెంటనే టెండర్ పక్రియను పూర్తి చేసి వచ్చేనెలలో పనులను ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న 2 బిహెచ్‌కే ఇండ్లకు ఈనెల 31లోగా లబ్దిదారులను ఎంపిక చేసి కేటాయించాలని సూచించారు. 2బిహెచ్‌కే కాలనీల్లోకరెంట్, డ్రైనేజ్, తాగునీరు, రోడ్లు వంటి కనీస సౌకర్యాలను ఆనాటి ప్రభుత్వం విస్మరించిందని తక్షణమే ఆయా కాలనీల్లో కనీస వసతుల ఏర్పాటు చేయాలని ఇందుకు అవసరమైన బ్జడెట్ ప్రతపాదనలు పంపిస్తే నిధుల మంజూరు చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాగరాజు, నాయిని రాజేందర్, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్, హన్మకొండ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అవిశ్వాస రగడ



**మొదటి పేజీ తరువాయి**

అనంతరం అవిశ్వాస తీర్మానంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చర్చను ప్రారంభించారు. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం గురించి చర్చ జరుగుతున్న సమయంలో సభను నడిపేందుకు ప్రత్యేక సభాపతిని నియమించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌కు కేంద్రం అంగీకరించింది. సీనియర్ ఎంపీ, చైర్ పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను నియమించింది. ఆయన నేతృత్వంలో ప్రస్తుతం స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టారు. ప్రతిపక్షాల తరపున కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి
మాట్లాడేందుకు యత్నించారని, కానీ స్పీకర్ అనుమతినివ్వలేదని అన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి లోక్‌సభలో సుమారు 200మంది సభ్యులున్నప్పటికీ.. డిప్యూటీ స్పీకర్ లేరని అన్నారు. డిప్యూటీ స్పీకర్ లేకుండా సభ ఎలా నడుస్తుందో దేశ ప్రజలు చూడాలని అన్నారు. మైక్‌ని కూడా ఆయుధంగా వినియోగి స్తున్నారని అన్నారు. ఎన్‌డిఎ సభ్యులకు మాట్లాడేందుకు అనుమతినిస్తున్నారని, కానీ ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు మైక్‌ని ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని అన్నారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభలో హుందాగా మెలగడం లేదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు
ఆరోపించారు. ఈ క్రమంలో గతంలో ప్రధాని మోదీని రాహుల్ ఆలింగనం చేసుకున్న ఘటనను ప్రస్తావించారు. ప్రధాని మోదీ దగ్గరకు వచ్చిన రాహుల్.. ఆలింగనం చేసుకొని వెళ్లి తన సీట్లో కూర్చున్నారు. అనంతరం తోటి ఎంపీలను చూసుకుంటూ కళ్లు ఎగరవేశారు. అటువంటి నేతను ఎప్పుడూ చూడలేదు' అని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గతంలో నెహ్రూ చెప్పిన నాటి స్పీకర్ జీవీ మావలాంకర్‌ను సమర్థిస్తూ మాటలను గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. దీనిపై దీటుగా స్పందించిన ప్రియాంకా గాంధీ.. ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రిజిజు విమర్శలను ఎంపీ ప్రియాంకా గాంధీ తిప్పికొట్టారు. విపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పే విషయాలను అధికార పక్షం జీర్ణించుకోలేక పోతోందన్నారు. గడిచిన 12 ఏళ్లలో ప్రభుత్వానికి దీటుగా నిలిచిన వ్యక్తి రాహుల్ ఒక్కరేనని అన్నారు. నెహ్రూను ఎప్పుడూ విమర్శించే వాళ్లు అకస్మాత్తుగా ఆయన్ను ప్రశంసించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అందుకే తనకు నవ్వు వస్తోందన్నారు. నిరంతరం నెహ్రూను ఆడిపోసుకుంటున్న వారు ఆయన గురించి మాట్లాడంతో నవ్వు ఆపుకోలేక పోయానని అన్నారు. అయితే, ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సభలో లేని సమయంలో ఈ చర్చ జరిగింది. ఆ సమయంలో స్పీకర్ స్థానంలో టిడిపికి చెందిన తెన్నేటి కృష్ణప్రసాద్ ఉన్నారు.

# చైనా పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్

**మొదటి పేజీ తరువాయి**

ఈ నిబంధన ప్రకారం భారత్‌తో భూసరిహద్దు ఉన్న దేశాలకు చెందిన కంపెనీలు లేదా ఆ దేశాల షేర్ హోల్డర్లు ఉన్న సంస్థలు భారత్‌లో ఏ రంగంలోనైనా పెట్టుబడి పెట్టాలంటే తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ నిబంధనల్లో కొంత సడలింపు కల్పించినట్లు వర్గాలు చెబుతున్నాయి. భారత్‌తో భూసరిహద్దు పంచుకునే దేశాల్లో చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, భూటాన్, నేపాల్, మయన్మార్, అఫ్ఘనిస్థాన్? ఉన్నాయి. ఈ దేశాల నుంచి వచ్చే పెట్టుబడులు ఇప్పటివరకు కఠిన నియంత్రణల కిందనే కొనసాగుతున్నాయి. 2020 జూన్‌లో లద్దాఖ్?లోని గల్వాన్ లోయ వద్ద భారత్ చైనా సైన్యాల మధ్య జరిగిన ఘర్షణ తర్వాత రెండు దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ సంఘటన తర్వాతే కేంద్రం ప్రెస్ నోట్--3ను అమల్లోకి తెచ్చింది. దీని ద్వారా చైనా కంపెనీలు భారతీయ కంపెనీల్లో పెట్టుబడులు పెంచడాన్ని కట్టడి చేయాలని ప్రయత్నించింది. అదే సమయంలో డేటా భద్రత, జాతీయ భద్రత కారణాల నేపథ్యంలో కేంద్రం 200కు పైగా చైనా మొబైల్ యాప్‌లను నిషేధించింది. వాటిలో ప్రముఖంగా టిక్ టాక్, ఉయ్ చాట్?, యూసీ బ్రౌజర్ ఉన్నాయి. భారత్‌లో మొత్తం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో చైనా వాటా చాలా తక్కువగా ఉందని అధికారిక గణాంకాలు సూచిస్తున్నాయి. 2000 ఏప్రిల్ నుంచి 2025 డిసెంబర్ వరకు వచ్చిన మొత్తం ఎఫ్‌డీఐలో చైనా వాటా కేవలం 0.32 శాతం మాత్రమే. విలువ పరంగా ఇది సుమారు 2.51 బిలియన్ అమెరికన్ డాలర్లుగా నమోదైంది. ఈ కారణంగా ఎఫ్‌డీఐ పరంగా చైనా భారత్‌లో 23వ స్థానంలో ఉంది. ఎఫ్‌డీఐ పరంగా చైనా వాటా తక్కువగా ఉన్నప్పటికీ, రెండు దేశాల మధ్య వాణిజ్యం మాత్రం వేగంగా పెరిగింది. ప్రస్తుతం చైనా భారత్‌కు రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా కొనసాగుతోంది. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో చైనాకు భారత్ నుంచి ఎగుమతులు 14.5 శాతం తగ్గి 14.25 బిలియన్ డాలర్లకు చేరాయి. గత సంవత్సరం ఇది 16.66 బిలియన్ డాలర్లుగా నమోదైంది. అదే సమయంలో చైనా నుంచి భారత్‌కు దిగుమతులు 11.52 శాతం పెరిగి 113.45 బిలియన్ డాలర్లకు చేరాయి. గత ఏడాది ఇది 101.73 బిలియన్ డాలర్లుగా ఉంది. దీంతో రెండు దేశాల మధ్య వాణిజ్య లోటు భారీగా పెరిగింది. 2023--24లో 85 బిలియన్ డాలర్లుగా ఉన్న ట్రేడ్ డెఫిసిట్ 2024--25లో 99.2 బిలియన్ డాలర్లకు చేరింది. అయితే 2025- 26 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి జనవరి వరకు భారత్ నుంచి చైనాకు ఎగుమతులు 38.37 శాతం పెరిగి 15.88 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇదే కాలంలో దిగుమతులు 13.82 శాతం పెరిగి 108.18 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఈ కాలానికి ట్రేడ్ డెఫిసిట్ సుమారు 92.3 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇదే కేబినెట్ సమావేశంలో కేంద్రం మరో కీలక నిర్ణయం కూడా తీసుకుంది. కంపెనీల నిర్వహణ, దివాలా ప్రక్రియలకు సంబంధించిన చట్టాల్లో మార్పులకు ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించిన సవరణలను ఇన్ సాల్వెన్సీ, దివాలా కోడ్, కంపెనీల చట్టం, 2013లో చేయనున్నట్లు సమాచారం. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న ఈ రెండు చట్టాల్లో పలు మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా దివాలా పరిష్కార ప్రక్రియలకు పట్టే సమయాన్ని తగ్గించే విధంగా మార్పులు ప్రతిపాదించినట్లు తెలిసింది. ఇందుకు సంబంధించిన బిల్లును గత ఏడాది ఆగస్టులో లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిని లోక్‌సభ సెలెక్ట్ కమిటీకి పంపించారు. ఆ కమిటీ 2025 డిసెంబర్‌లో తన నివేదికను సమర్పించింది. ఇటీవల కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఐబీసీ సవరణ బిల్లును బడ్జెట్ సమావేశాల రెండో భాగంలో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిపారు. ఈ మార్పుల ద్వారా పెట్టుబడుల ప్రవాహాన్ని పెంచడం, కంపెనీలకు వ్యాపార వాతావరణాన్ని మరింత సులభతరం చేయడం కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

## దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

**కేంద్ర కేబినేట్ వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్**

ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ఏకంగా రూ. 8.8 లక్షల కోట్ల విలువైన ఆరు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇక జల్ జీవన్ మిషన్ పొడింపు కోసం మరో రూ.8.7 లక్షల కోట్లను కేటాయించింది. ముధురై ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించేందుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ మధ్య రూ.2,905 కోట్లతో నాలుగు లైన్ల రహదారి, రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ సెక్షన్‌ను కలిపే 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక
వ్యవస్థను పరుగులు పెట్టించడమే కాకుండా, సామాన్యుల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచనున్నాయి. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కరణలు భవిష్యత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీలో అత్యంత కీలకమైన నిర్ణయం 'జల జీవన్ మిషన్ 2.0' ప్రారంభం. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 8.7 లక్షల కోట్లను కేటాయించింది. 2019లో ప్రారంభమైన మొదటి దశలో ఇప్పటికే 81 శాతం గ్రామీణ గృహాలకు కుళాయి కనెక్షన్లు అందగా, ఇప్పుడు రెండో దశ ద్వారా మిగిలిన ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారించనున్నారు. అదనంగా లక్షల కోట్ల రూపాయల కేంద్ర సాయాన్ని పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తమిళనాడులోని ఆధ్యాత్మిక, చారిత్రక నగరమైన మధురైకి కేంద్రం అంతర్జాతీయ స్థాయి గుర్తింపునిచ్చింది. మధురై విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయం దక్షిణ తమిళనాడు అభివృద్ధికి సరికొత్త రెక్కలు తొడిగింది. దీనివల్ల మీనాక్షి అమ్మన్ ఆలయం, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రాలకు వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. అంతేకాకుండా, మధురై చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక, విద్యా , వైద్య హబ్‌లకు అంతర్జాతీయ స్థాయి అనుసంధానం లభించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. ౯÷శవ్యాప్తంగా రైళ్ల రద్దీని తగ్గించి, రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు రూ. 4,474 కోట్ల వ్యయంతో రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించింది. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్టాల్లోని సాయింతియా-పాకూర్ , సంత్రాగచి-ఖరగ్‌పూర్ విభాగాల్లో నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ అదనపు లైన్ల వల్ల కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, బొగ్గు , ఇతర సరుకు రవాణా కూడా వేగవంతం కానుంది. ఇది భారతీయ రైల్వేల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడంలో ఒక మైలురాయిగా నిలవనుంది. రవాణా రంగాన్ని బలోపేతం చేసే క్రమంలో మధ్యప్రదేశ్‌లో కొత్తగా ఫోర్ లేన్ కారిడార్ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్‌హెచ్-752డి పరిధిలో బద్నావర్ నుండి తిమర్వానీ వరకు 80 కిలోమీటర్ల మేర నిర్మించబోయే ఈ రహదారి ఉజ్జయిని నగరాన్ని ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేతో నేరుగా అనుసంధానిస్తుంది. దీనితో పాటు, ఉత్తరప్రదేశ్‌లోని జేవార్ విమానాశ్రయాన్ని ఫరీదాబాద్‌తో కలిపే ఎలివేటెడ్ రోడ్డు ప్రాజెక్టును కూడా ఆమోదించారు. ఈ నిర్ణయాలన్నీ కలిపి దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తాయని అశ్వినీ వైష్ణవ్ అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
బుధవారం 11 మార్చి 2026

# అధిబట్లలో జోరుగా అక్రమ బియ్యం దందా..

## పోలీసుల,సివిల్ సప్లై,టాస్క్ ఫోర్స్ విభాగాల నిర్లక్ష్యమే కారణమా.?

## నగర శివార్లలో రేషన్ బియ్యం మాఫియా రెచ్చిపోతుందా.?



**ప్రజావినికిడి (హైదరాబాద్):** పేదల కడుపులు నింపాల్సిన రేషన్ బియ్యం ఇప్పుడు అక్రమార్కుల జేబులు నింపుతుంది. రేషన్ బియ్యం పేదల కడుపు నింపడానికి ప్రభుత్వం పంపిణీ చేసే అత్యంత ముఖ్యమైన సంక్షేమ పథకం. కానీ అదే రేషన్ బియ్యం ఇప్పుడు అక్రమ దందాలకు అడ్డాగా మారుతోంది. పేదలకు చేరాల్సిన బియ్యం మాఫియా చేతుల్లో పడుతూ కోట్ల రూపాయల అక్రమ వ్యాపారంగా మారింది. ముఖ్యంగా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ అక్రమ రేషన్ బియ్యం దందా రోజురోజుకూ పెరిగిపోతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

స్థానికంగా పనిచేస్తున్న రేషన్ బియ్యం మాఫియా అధికారుల కనుసైగల్లోనే యదేచ్ఛగా దందా సాగిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతినెల మామూళ్లు చెల్లిస్తే ఎలాంటి చర్యలు ఉండవనే ధీమాతో మాఫియా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. పేదల కోసం ఇచ్చే బియ్యాన్ని పెద్దఎత్తున సేకరించి రహస్యంగా ఇతర రాష్ట్రాలకు తరలించడం, మార్కెట్లో అమ్మడం,ఫీడ్ మిల్లులకు సరఫరా చేయడం వంటి చర్యలు జరుగుతున్నాయి.

### ఆదిభట్లలో జోరుగా రేషన్ బియ్యం దందా..

ఆదిభట్ల పరిధిలో బొంగులూరు గేట్ వద్ద రేషన్ బియ్యం అక్రమ రవాణా పెద్ద స్థాయిలో జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలు కాలనీలు, గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి గిడ్డంగుల్లో నిల్వ ఉంచుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అక్కడి నుండి ఆటోలు,చిన్న లారీలు,ట్రాక్టర్ల ద్వారా రాత్రివేళల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

ప్రత్యేకంగా రహదారులపై తెల్లవారుజామున లేదా అర్ధరాత్రి సమయంలో బియ్యం సంచులతో నిండిన ఆటోలు తిరుగుతున్నా అధికారుల నుంచి ఎలాంటి నిఘా లేదని అధికారులతో ముందుగానే అంతర్గత ఒప్పందాలు చేసుకుంటున్నారని స్థానికులు అంటున్నారు. రేషన్ బియ్యం ఆటోలు బహిరంగంగానే తిరుగుతున్నా పట్టించుకునే వారు లేరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### పేదల బియ్యం మాఫియా చేతుల్లోకి..

ప్రభుత్వం పేదల కోసం ఇచ్చే బియ్యం కొందరి చేతుల్లో పడుతూ అక్రమంగా మార్కెట్లోకి చేరుతోంది. కొంతమంది మధ్యవర్తులు రేషన్ కార్డు దారుల దగ్గర నుంచి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి గిడ్డంగుల్లో నిల్వ చేస్తారు. తర్వాత ఆ బియ్యాన్ని మిల్లులకు లేదా ఇతర రాష్ట్రాలకు భారీ ధరకు అమ్మేస్తారు. ఆదిభట్ల,పెద్ద అంబర్పేట్, చేగుంట,గజ్వేల్, నార్కట్పల్లి, నర్సాపూర్ తోపాటు వివిధ ప్రాంతాల లో ప్రతి నెల వేల క్వింటాళ్ల బియ్యం అక్రమంగా మార్కెట్లోకి వెళ్తోందని సమాచారం. దీని వల్ల ప్రభుత్వానికి భారీ నష్టం జరుగుతుండగా నిజంగా అవసరమైన పేదలకు నష్టమే జరుగుతోంది.

### సివిల్ సప్లై అధికారుల మౌనం..

అక్రమ రేషన్ బియ్యం దందా జరుగుతున్నప్పటికీ సంబంధిత సివిల్ సప్లై అధికారులు స్పందించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అంటున్నారు. మాఫియా ప్రతినెల మామూళ్లు చెల్లించడం వల్లే అధికారులు మౌనం పాటిస్తున్నారని తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. "మామూలు కొట్టు..దందా పెట్టు"అన్నట్టుగా వ్యవస్థ నడుస్తోందని ప్రజలు మండిపడుతున్నారు.

### పోలీసుల నిఘా ఎక్కడ.?

ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రేషన్ బియ్యం ఆటోలు బహిరంగంగా తిరుగుతున్నా పోలీసుల నుంచి కఠిన చర్యలు కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. రహదారులపై బియ్యం సంచులతో నిండిన వాహనాలు యదేచ్ఛగా తిరుగుతున్నా నిఘా లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందని చెబుతున్నారు. పోలీసులు ఒకసారి కఠినంగా వ్యవహరిస్తే ఈ దందా పూర్తిగా ఆగిపోతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కానీ ఇప్పటివరకు అలాంటి చర్యలు కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.



### రాజకీయ అండ ఉందా.?

రేషన్ బియ్యం మాఫియా వెనుక రాజకీయ నాయకుల అండ ఉందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. కొందరు స్థానిక నాయకులు మాఫియాకు రక్షణ కల్పిస్తున్నారనే మాటలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. రాజకీయ అండ లేకుండా ఇంత పెద్ద స్థాయిలో అక్రమ రవాణా జరుగుతోందా అని ప్రజలు అంటున్నారు.

మాఫియాను కట్టడి చేయాల్సిన అధికారులే మౌనం పాటించడం వల్ల ఈ అనుమానాలు మరింత బలపడుతున్నాయి.

### ప్రభుత్వానికి కోట్ల నష్టం..

రేషన్ బియ్యం అక్రమ రవాణా వల్ల ప్రభుత్వానికి కోట్ల రూపాయల నష్టం జరుగుతోంది. పేదల కోసం ఉద్దేశించిన ధాన్యం మాఫియా చేతుల్లో పడుతూ నల్లబజారులోకి వెళ్తోంది. దీని వల్ల ప్రజా ధనం వృథా అవుతోంది.

ఇది కేవలం ఒక ప్రాంత సమస్య మాత్రమే కాదు. తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోందని సామాజిక కార్యకర్తలు చెబుతున్నారు.

ఆదిభట్ల ప్రాంత ప్రజలు రేషన్ బియ్యం మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా బియ్యం కొనుగోలు చేసే మధ్యవర్తులపై కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు.

అలాగే ఈ దందాకు సహకరించే అధికారులపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ముఖ్యమంత్రి స్పందించాలి,కఠిన చర్యలు తీసుకోవాలి.

### రేషన్ బియ్యం పేదల హక్కు..

ఆ హక్కును మాఫియా దోచుకుంటే అది సమాజానికి ప్రమాదకరం. కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి అక్రమ రేషన్ బియ్యం దందాను పూర్తిగా అరికట్టాల్సిన అవసరం ఉంది.

సివిల్ సప్లై,పోలీస్ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక దళాలు ఏర్పాటు చేసి అక్రమ రవాణాను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రాత్రి ఉదయం సమయాలలో రహదారులపై కఠిన తనిఖీలు నిర్వహించి బియ్యం తరలించే వాహనాలను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఆదిభట్లలో జరుగుతున్న అక్రమ రేషన్ బియ్యం దందా అధికారుల నిర్లక్ష్యం,రాజకీయ అండ,మాఫియా ధైర్యానికి నిదర్శనంగా మారిందిని పేదల బియ్యం అక్రమ వ్యాపారంగా మారడం ఆందోళనకరం. మల్కాజ్గిరి కమిషనరేట్ పోలీస్ కమిషనర్ వెంటనే కఠిన చర్యలు తీసుకోకపోతే ఈ మాఫియా మరింత బలపడే ప్రమాదం ఉంది.

## రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని సత్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,తాండ్ర కాశీనాథ్ రెడ్డి..

**ప్రజావినికిడి,(షాద్ నాగర్):**
రాజ్యసభ సభ్యుడుగా ఇటీవలే ఎన్నికైన వేం నరేందర్ రెడ్డినీ షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంగళవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తో పాటు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,మరో సీనియర్ నేత తాండ్ర కాశినాథ్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేదోడు వాదోడుగా ఉంటూ భవిష్యత్తులో జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు వేం నరేందర్ రెడ్డి సేవలు ఎంతగానో దోహదపడతాయని వారు కొనియాడారు.



వేం నరేందర్ రెడ్డికి వచ్చిన ఈ గుర్తింపు కాంగ్రెస్ పార్టీకి కూడా ఎంతో గౌరవప్రదంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనను సన్మానించిన ఎమ్మెల్యే శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి సీనియర్ నేత కాశీనాథ్ రెడ్డి తదితరులకు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## విధుల్లో నిర్లక్ష్యం.. రికార్డుల అస్తవ్యస్తం..

### ఫరూక్ నగర్ మండలంలో ఇద్దరు గ్రామపంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్..

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఉత్తర్వులు జారీ..

### ఫరూక్ నగర్ మండల పంచాయతి అధికారికి ఛార్జ్ మెమో




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలంలో ఇద్దరు గ్రామ పంచాయతీ కార్యదర్శులను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సస్పెండ్ చేశారు. వీరితోపాటు మండల పంచాయతీ అధికారికి చార్జ్ మెమో జారీ చేశారు. ఫరూక్ నగర్ మండలంలోని కాశిరెడ్డి గూడ గ్రామ పంచాయతీ కార్యదర్శి
వాసవా చారి,అదేవిధంగా బూర్గుల గ్రామ కార్యదర్శి సరోజల ను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వాసవా చారి రికార్డుల నిర్వహణలో విఫలం చెందడమే కాకుండా ఉద్యోగంలో అలసత్వం ప్రదర్శించినందుకు అతనిపై సస్పెన్షన్ వేటు పడింది. అదేవిధంగా బూర్గుల గ్రామ కార్యదర్శి సరోజ ఎలాంటి అనుమతులు లేకుండా సెలవుపై వెళ్లిపోవడం ఉద్యోగం పట్ల నిర్లక్ష్యం చేయడంతో ఆమెను కూడా సస్పెండ్ చేసుకున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీ కార్యదర్శులను దిశా నిర్దేశం చేయడంలో ఫరూక్ నగర్ మండల పంచాయతీ అధికారి జయంత్ రెడ్డి విఫలం కావడంతో ఆయనకు కూడా కలెక్టర్ ఛార్జ్ మెమో జారీ చేశారు. ఈనెల 9దిన జిల్లా పంచాయతీ అధికారి ఆయా గ్రామాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ లోటుపాట్లు గ్రహించిన అనంతరం నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేశారు.

## అణగారిన వర్గాల కోసం అక్షర యజ్ఞం..

### సావిత్రిబాయి పూలే సేవలు అజరామరం..

### షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం..

### ఉపాధ్యాయురాలిగా ఆమె చేసిన సేవలు ఎప్పటికీ జేసీ చైర్మన్ జనార్ధన్

### సంఘసంస్కర్తగా ఆమె సేవలు చిరస్మరణీయం మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్

**ప్రజా వినికిడి,(షాద్ నగర్):** పట్టణ కేంద్రంలో సావిత్రిబాయి పూలే వర్ధంతికి నేతలు, ప్రజాసంఘాల ఘన నివాళులు,అణగారిన వర్గాల కోసం అక్షరాయజ్ఞం చేసి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనమైన చరిత్ర సావిత్రిబాయి పూలేదని షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ (బస్వం) అన్నారు. పట్టణంలో కాంగ్రెస్ నాయకులు,ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సావిత్రి బాయిపూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆమెకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయురాలిగా ఆదర్శవంతంగా అడుగులు ముందుకు వేసి నేటి ఉపాధ్యాయులకు ఆమె మార్గదర్శకంగా నిలిచారని ప్రశంసించారు. జేఏసీ చైర్మన్ జనార్ధన్ మాట్లాడుతూ,తన భర్త జ్యోతిబాపూలే అడుగుజాడల్లో నడుస్తూ ఉపాధ్యాయురాలిగా ఆమె చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. అణగారిన వర్గాలకు విద్యను పరిచయం చేసిన మహోన్నత మహిళ అని ఆమెను ప్రశంసించారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయురాలిగా, సంఘసంస్కర్తగా ఆనాటి బాలికలకు, అణగారిన వర్గాలకు ఆమె చేసిన సేవలు అపూర్వమని కొనియాడారు.

గ్రంథాలయ వైస్ చైర్మన్ నక్క బాలరాజు గౌడ్, పంచాయతీ రాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ,హెల్త్ అండ్ ఎడ్యుకేటెడ్ అధికారి శ్రీనివాన్,అర్జున్,రవీంద్రనాథ్,నరేష్, రామారావు,కృష్ణయ్య,రాము గౌర్ల,రఘు,కాంగ్రెస్ నాయకులు,కౌన్సిలర్లు మురళీమోహన్ (అప్పి),కళ్యాణ్ కార్ దిలీప్,మంచిరేవుల అశోక్, సీతారాం,అనసూయ,గంగమోని సత్తయ్య, ఓరుగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ఆహ్వానం..

### యం.రోజా రాణి..



**ప్రజావినికిడి,(తార్నాక):** అంతర్జాతీయ మహిళా దినోత్సవన్ని పురస్కరించుకొని ఈరోజు 11బుధవారం నాడు మధ్యాహ్నం 2గంటలకు మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో మహిళా నాయకత్వానికి ఆత్మీయ సన్మాన కార్యక్రమ నిర్వహణ.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.. కావున ఈ కార్యక్రమానికి మీరు తప్పకుండ విచ్చేసి మీడియా కవరేజ్ చేసి సహకరించగలరని మనవి..రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు యం.రోజరాణి మాదిగ..మాదిగ హక్కుల దండోరా..వేదిక:-సుప్రభాత్ హోటల్, హబ్సిగూడ హైదరాబాద్

## రవీంద్ర భారతిలో క్వెస్ట్ కౌన్సిల్ కాంపిటీటివ్ 2026




**ప్రజావినికిడి, (నాంపల్లి):** పోటీ విద్యా పరీక్షలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల అత్యుత్తమ విజయాలను గుర్తిస్తూ క్వెస్ట్ కౌన్సిల్ రవీంద్ర భారతిలో వర్చస్ 2026 - సెలబ్రేషన్ ఆఫ్ మేథో ప్రకాశం విధాన నైపుణ్య వేడుకలను విజయవంతంగా నిర్వహించారు క్వెస్ట్ కౌన్సిల్ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్లో అసాధారణ ప్రతిభను ప్రదర్శించిన యువసాధకులను సత్కరించడానికి ఈ ప్రతిష్టాత్మక వేడుకలో పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, తల్లిదండ్రుల హాజరయ్యారు. విద్యార్థులకు గణిత,సైన్స్, ఇంగ్లీష్ చాంపియన్ పంటి బిరుదులను ప్రదానం చేశారు. విద్యార్థుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం అద్భుతమైన ఫలితాలను సాధించినందుకు అనేక పాఠశాలలు క్వెస్ట్ కౌన్సిల్ ఉత్తను-ప్రదర్శన పాఠశాల అవార్డులు ప్రదానంచేశారు. విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించడంలో కీలకపాత పోషించిన ఉపాధ్యాయులు విద్యా విజయం, విధ్యార్థుల అభివృద్ధికి కృషి చేసిన కృషిని గుర్తిస్తూ టీచర్ ఎక్సలెన్స్ అవార్డులను అందుకున్నారు.క్వెస్ట్ కౌన్సిల్ చైర్మన్ వట్నాల శ్రీనివాస్ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులతో మేధోపరమైన ఉత్సుకతను పెంపొందించడం, పోటీ తత్వ-అభ్యాసాన్ని ప్రోత్సహించడం వివరించారు. విద్యార్థులు జ్ఞానాన్ని సంపాదించుకోవాలని విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని,అన్ని విద్యా విషయాలలో రాణించడానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధాంత పరమైన కార్యకర్తలు బలమైన సంస్థాగత నిర్మాణమే బీజేపీ బలం

### యాదాద్రి జిల్లా ఇంచార్జ్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**ప్రజావినికిడి,(యాదాద్రి):** జిల్లాలోని ఆలేరు మున్సిపాలిటీ అదేవిదంగా రూరల్ మండలాలలో నిర్వహించిన బీజేపీ ప్రశిక్షణ మహాభియాన్ శిక్షణ తరగతుల సమారోప కార్యక్రమంలో బీజేపీ యాదాద్రి జిల్లా ఇంచార్జ్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు, కార్యపద్ధతి మరియు సంస్థాగత నిర్మాణం గురించి వివరించారు.బీజేపీ సిద్ధాంత పరమైన కార్యకర్తలపై ఆధారపడి ముందుకు సాగుతున్న పార్టీ అని ఆయన పేర్కొన్నారు.సాధారణ కార్యకర్తలను కూడా నాయకులుగా తీర్చిదిద్దే ప్రత్యేకత బీజేపీకి ఉందని తెలిపారు.పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ ప్రతిపాదించిన సమగ్ర మానవతావాదం అలాగే అంత్యోదయ భావనల ఆధారంగా పార్టీ పని చేస్తుందని చెప్పారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరేలా పనిచేయడం బీజేపీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.దేశం ముందుగా,పార్టీ తర్వాత,వ్యక్తి చివరగా అనే సిద్ధాంతంతో బీజేపీ కార్యకర్తలు పనిచేస్తారని ఆయన తెలిపారు.బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు క్రమబద్ధమైన సంస్థాగత నిర్మాణంతో,ప్రజాస్వామ్య విధానాలతో పార్టీ బలపడుతుందని చెప్పారు.సేవా భావం, క్రమశిక్షణ,సిద్ధాంత నిబద్ధతతో పని చేసే కార్యకర్తలే బీజేపీకి అసలైన బలం అని అన్నారు.

ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను లోతుగా అర్థం చేసుకుని ప్రజల మధ్య పని చేస్తూ బలమైన సంస్థ నిర్మాణానికి కృషి చేయాలని యాదాద్రి జిల్లా ఇంచార్జ్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రభారీ మల్లారెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షుడు నందా గంగేష్,మండల అధ్యక్షులు పూజారి కుమార్ మండల నాయకులు,జిల్లా కార్యదర్శి కమిటీకారి కృష్ణ,జిల్లా కౌన్సిల్ మెంబెర్ నరేందర్,5వ వార్డ్ కౌన్సిలర్ పాశికంటి సంపత్ జిల్లా, మండల,నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ చేరుకున్న కొత్త గవర్నర్

### శివప్రతాప్ శుక్లాను స్వాగతించిన సిఎం



**హైదరాబాద్,మార్చి 10 ప్రజావినికిడి** తెలంగాణకు కొత్తగా నియమితులైన నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మంగళవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చేరుకున్నారు. ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిఎం రేవంత్ తదితరులున గవర్నర్‌కు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికి వారిలో ఉన్నారు. అనంతరం గవర్నర్ నేరుగా లోక్‌భవన్ చేరుకున్నారు.



## గ్రీన్ టెర్రస్ అపార్ట్మెంట్ లో మహిళా దినోత్సవవేడుకలు

**ప్రజావినికిడి,(నాగోల్):**
నాగోల్ డివిజన్ పరిధిలోని గ్రీన్ టెర్రస్ అపార్ట్మెంట్ నందు నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ నియోజకవర్గ భారస పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి రంగేశ్వరి నాయుడు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## స్త్రీ విద్య,కోసం కృషి చేసిన సావిత్రిబాయి పూలే



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** భారత దేశంలో స్త్రీ విద్య,సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి కొనియాడారు. భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలుమహిళా,నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్బంగా హిమాయత్ నగర్ లో రాష్ట్ర నేతలు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా నేదునూరి జ్యోతి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆధునిక మహిళా విద్య విప్లవానికి మార్గదర్శిగా నిలిచారని,కుల వివక్షకు వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.ఛాయాదేవి, ముడుపు నళినీ, సహాయ కార్యదర్శి లతా దేవి, కార్యవర్గ సభ్యులు సుగుణమ్మ, విజయలక్ష్మి పండిట్, మహాలక్ష్మి, మాదవి,నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కన్న కొడుకును అమ్ముకున్న దంపతులు

### కామారెడ్డికి చెందిన దంపతుల కొనుగోలు

### ఆరా తీయడంతో వెలుగులోకి అమ్మకం వ్యవహారం

**మెదక్,మార్చి 10 ప్రజావినికిడి**
జిల్లాలో దారుణం జరిగింది. డబ్బుల కోసం పుట్టిన వారం రోజులకే కన్న కొడుకును తల్లిదండ్రులు అమ్ముకున్నారు. హవేలీఘనాపూర్ మండలం లింగసానిపల్లి తండాకు చెందిన ఓ గిరిజన మహిళ గత నెల 10వ తేదీన పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే డబ్బులు అవసరం కావడంతో వారం రోజులకే ఆ బిడ్డను కామారెడ్డి జిల్లాక చెందిన దంపతులకు అమ్మేశారు. అయితే, అంగన్‌వాడీ కేంద్రం నుంచి గుడ్లు, ఆహారం తీసుకోవడానికి గిరిజన మహిళ వెళ్లకపోవడంతో ఆరా తీసేందుకు అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు వారింటికి వెళ్లింది. అయితే ఇంటికి తాళం వేసి ఉండటంతో అనుమానం వచ్చి ఐసీడీఎస్ అధికారులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో విచారణ చేపట్టిన ఐసీడీఎస్ అధికారులు.. సదరు గిరిజన దంపతులను వేరే గ్రామంలో గుర్తించారు. వారిని పట్టుకుని బిడ్డ ఏదని ప్రశ్నించగా.. కామారెడ్డికి చెందిన దంపతులకు బిడ్డను రూ.1.7 లక్షలకు అమ్మేసినట్లు వెల్లడించారు. దీంతో వారిని తీసుకెళ్లి హవేలీఘనాపూర్ పోలీసులకు అప్పగించారు.



# రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

## ఆందోళన చేస్తున్న రైతుల అరెస్ట్ దుర్మార్గం -మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్‌మార్చి 10 ప్రజావినికిడి** రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. సమస్యలపై ఆందోళన చేస్తే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. ఇదేనా ప్రజాప్రభుత్వం తీరు అంటూ విమర్శలు గుప్పించారు. మంగళవారం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కాలువ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని కేంద్రమంత్రి ప్రశ్నించారు. రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు



సాగునీరు అందేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రంగనాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాల వల్ల రైతులు వరుసగా పంటలు నష్టపోతున్నారని కేంద్రమంత్రి అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించకపోతే ఆయా ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. న్యాయం చేయాలని అడిగిన రైతులను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపీ సహా పార్టీ నాయకులను స్టేషన్‌కు తరలించడం అక్రమమని కేంద్రమంత్రి తీవ్రంగా మండిపడ్డారు. రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తక్షణమే రైతులను, బీజేపీ నేతలను బేషరతుగా విడుదల చేయాలన్నారు. రంగనాయక్ సాగర్ 11వ ప్యాకేజీ నుంచి ఎల్ఎం 4, ఎల్ఎం 6 ద్వారా కాలువ పనులను పూర్తి చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# సాయిరాం కాలనీలలో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణం పనులను పరిశీలించిన మొద్దు లచ్చి రెడ్డి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
మంగళవారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాయిరాం కాలనీలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న సిసి రోడ్ పనులను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ, నాణ్యత పరిమాణాలతో లెవెల్ సరి చూసుకుంటూ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని కాలనీ వాసులకు ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది డివిజన్ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ప్రతి కాలనీ సమస్యల పరిష్కారం మరియు అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంజీవరెడ్డి, కల్చరల్ సెక్రటరీ శ్రీదేవి,రామ్ మూర్తి, అడ్వైజర్ జనార్ధన్,ఈసీ మెంబర్ రవీందర్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం వర్క్ ఇన్స్పెక్టర్ సంజీవరెడ్డి, తదితరులు ఉన్నారు.

# తెలుగు వైభవం ఉట్టిపడేలా అమరావతి

**క్రీడలు, పర్యాటకానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు**

**వివిధ సంస్థలకు భూ కేటాయింపులు**

**సీఆర్‌డీఏ అథారిటీ 59వ సమావేశంలో చంద్రబాబు**

**అమరావతి,మార్చి 10 ప్రజావినికిడి**
తెలుగు వైభవం చాటేలా అమరావతి అభివృద్ధి జరగాలని సీఎం చంద్రబాబు అన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలన్నారు. క్రీడలు, పర్యాటకానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో సీఆర్‌డీఏ అథారిటీ 59వ సమావేశం జరిగింది. భూ కేటాయింపులు సహా వివిధ ప్రతిపాదనలకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరపాలన్నారు. మరోవైపు సీబీఎస్ఈ కార్యాలయ నిర్మాణానికి 80 సెంట్ల భూమి కేటాయింపునకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. తుళ్లూరు ఎడ్యుకేషనల్ సొసైటీకి 3 ఎకరాలు, పంచాయతీరాజ్ విభాగంలోని ఏపీఎస్ఐఆర్‌డీకి 5 ఎకరాల భూ కేటాయింపునకు అనుమతిచ్చింది.



సచివాలయం, హెచ్‌వోడీ టవర్ల పనులకు రూ.2,316 కోట్లకు పాలనా అనుమతులిచ్చింది. రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు, జీవోఎంల నిర్ణయాలు, సచివాలయం, హెచ్ఓడీ భవనాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఈపీసీ పద్ధతిలో తెలుగు కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయడంపై సమీక్ష జరిగింది. అలాగే రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంపై కూడా వివరంగా చర్చించారు. వివిధ సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించుకునేలా కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు పట్టణాభివృద్ధి, సీఆర్డీఏ, ఏపీడీసీఎల్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# గోల్కొండ రిసార్ట్‌లోఎమ్మెల్యేలు..

## ఎమ్మెల్సీల ఓరియంటేషన్ సమావేశం..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల ఓరియంటేషన్ సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,హరీష్ రావు,భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో కలిసి హాజరైన ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# ఎపిలో పెరుగుతున్న ఎండల తీవ్రత

## ముందస్తు చర్యలపై ప్రభుత్వం అప్రమత్తం -అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత

**అమరావతి,మార్చి 10 ప్రజావినికిడి**
రాష్ట్రంలో ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతోంది. దీంతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ముందస్తు చర్యలపై సమీక్షించింది. ఎండల తీవ్రత, వడగాల్పుల పరిస్థితులపై హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీఎస్‌డీఎంఏ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్లు, లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు, విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'హీట్ వేవ్ యాక్షన్ ఎ÷-లాన్-2026'ను హోంమంత్రి ఆవిష్కరించారు. అధికారులందరూ ఈ ఎ÷-లాన్‌ను అనుసరించి ముందుకు సాగాలని ఆదేశించారు. సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగి వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశం ఉందని మంత్రి అనిత హెచ్చరించారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా పనిచేయాలని.. వడదెబ్బ కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడాలని హోంమంత్రి





ఆదేశాలు జారీ చేశారు. పశువుల రక్షణకు సంబంధించి సూచనలు జారీ చేయాలని సూచించారు. వడదెబ్బ బారిన పడిన వారి చికిత్స కోసం బెడ్లు, మందులు, అంబులెన్సులు సిద్ధం చేయాలని వైద్యశాఖను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు.. ఎండ తీవ్రత జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. వృద్ధులు, పిల్లలు, బహిరంగ ప్రాంతాల్లో పనిచేసే కార్మికులపై ప్రత్యేక దృష్టి సారించాలని హోంమంత్రి తెలిపారు. నిరంతరాయంగా తాగునీటి సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను హోంమంత్రి ఆదేశించారు. తాత్కాలిక చలువ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. మార్కెట్లు, బస్టాండ్లు, కూడళ్లు వంటి జనసమూహ ప్రాంతాల్లో తప్పనిసరిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్జీవోలు, కమ్యూనిటీ గ్రూపుల ద్వారా మంచినీరు, మజ్జిగ వంటి పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత సూచించారు.

# విజయవాడ హైవేపై ప్రమాదం

## ఆగివున్న వాహనాలను ఢీకొన్న లారీ

## ఇద్దరు డ్రైవర్ల దుర్మరణం..క్లీనరర్‌కు గాయాలు

**నల్గొండ,మార్చి 10 ప్రజావినికిడి**
నార్కట్‌పల్లి వద్ద హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓవర్‌టేక్ చేస్తున్న సమయంలో బస్సు, లారీ ఢీకొన్నాయి. దీంతో రోడ్డు పక్కన వాహనాలను ఆపి మాట్లాడుకుంటుండగా.. మరో లారీ వచ్చి ఆగివున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు బస్సు డ్రైవర్లు అక్కడికక్కడే మృతిచెందగా.. బస్సు క్లీనర్ తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం తెల్లవారుజామున సుమారు 2.30 గంటల ప్రాంతంలో కాకినాడ వైపు వెళ్తున్న మోజో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, రాజమండ్రి వైపు వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఒకదానికొకటి స్వల్పంగా తగిలాయి. దీంతో రెండు వాహనాల డ్రైవర్లు పక్కన ఆపి మాట్లాడుకుంటున్నారు. అది గమనించిన మరో ట్రావెల్ బస్సు కూడా అక్కడ ఆపారు. ఆ బస్సు డ్రైవర్లు శ్రీనివాస్, బంగారయ్య వచ్చి గొడవ గురించి చర్చించారు. ఇంతలో హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వస్తున్న లారీ.. అతివేగంతో దూసుకొచ్చి ఆపివున్న లారీని ఢీకొట్టింది. దీంతో నలుగురు వ్యక్తులు రెండు లారీల మధ్య నలిగిపోయారు. ఈ ఘటనలో రెండో బస్సు డ్రైవర్లు శ్రీనివాస్, బంగారయ్య అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మొదటి బస్సు క్లీనర్ సురేశ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సు డ్రైవర్ల మృతదేహాలను నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. క్షతగాత్రులను చికిత్స కోసం తరలించారు. ఇక మూడు వాహనాలను పోలీసులు స్టేషన్‌కు తరలించి, రహదారిపై ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

-----------

# పోగొట్టుకున్న ఫోన్లు బాధితులకు అందచేత

**10వ విడత మొబైల్ ఫోన్ల పంపిణీ**

**సంతోషం వ్యక్తం చేసినబాధితులు**

**సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్న కమిషనర్**

**హైదరాబాద్,మార్చి 10 ప్రజావినికిడి** సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం10వ విడత దొంగిలించబడిన మరియు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లను సంబంధిత బాధితులకు స్వయంగా అందజేశారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోయిన మొబైల్ ఫోన్లను గుర్తించి, యజమానులకు అందజేసే క్రమంలో భాగంగా 10వ దశలో 1,016 ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి యొక్క విలువ సుమారు



3,04,80,000 ఈ రికవరీ పక్రియలో సీసీఎస్ శంషాబాద్ పోలీసులు 265, సీసీఎస్ శేరిలింగంపల్లి పరిధిలో 255, సీసీఎస్ కుత్బుల్లాపూర్ పరిధిలో 181, సీసీఎస్ కూకట్‌పల్లి పరిధిలో 160 మరియు సీసీఎస్ రాజేంద్రనగర్ పరిధిలో 155 మొబైల్ ఫోన్లను పోలీసులు రికవరీ చేశారు. ఈ సందర్భంగా



సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ.. ప్రజలు పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తిరిగి స్వాధీనం చేసుకుని బాధితులకు అందజేస్తున్నామని తెలిపారు

# మిలియన్ మార్చ్‌కు 15 ఏళ్లు

## ఉద్యమ ప్రస్తానంలో కీలక ఘట్టం :కెటిఆర్ ట్వీట్

హైదరాబాద్,**మార్చి 10 ప్రజావినికిడి**
స్వరాష్ట్ర సాధన కోసం ట్యాంక్‌బండ్‌పై యావత్ తెలంగాణ ప్రజలు ఏకమై గర్జించి నేటికి 15 ఏళ్లు పూర్తయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తుచేశారు. స్వరాష్ట్ర సాధన కోసం నాడు ఉద్యమ ప్రస్థానం ఉవ్వెత్తున ఎగిసిందని, తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన కీలక ఘట్టాల్లో మిలియన్ మార్చ్ ఒకటని ఆయన పేర్కొన్నారు. 2011 మార్చి 10న మిలియన్ మార్చ్ సందర్భంగా



నిర్బంధాలు, దిగ్బంధాలు, అడ్డంకులు, బ్యారికేడ్‌లు, ఇనుపకంచెలు ఇవేవీ తెలంగాణ ఉద్యమకారుల స్ఫూర్తిని దెబ్బతీయలేకపోయాయని కేటీఆర్ ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. లక్షల గొంతుకలు తెలంగాణ రాష్ట్రం కోసం ట్యాంక్‌బండ్‌పై నినదించిన అద్భుత పోరాట రూపానికి నేటితో 15 ఏళ్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. తెలంగాణ అమరవీరులకు జోహార్లు, జై తెలంగాణ అంటూ తన పోస్టును ముగించారు. ఈ పోస్టుకు మిలియన్ మార్చి నాటి కొన్ని ఫోటోలను షేర్ చేశారు. కింది పోస్టులో ఆ ఫోటోలను మీరూ చూడవచ్చు..

# యువ క్రికెటర్లకు ప్రేరణ

**మార్చి 10 ప్రజావినికిడి**

తొలిసారిగా కపిల్ దేవ్ సార్థ్యంలోని క్రికెట్ టీమ్ ప్రపంచ కప్ గెలిచిన 1983 నుంచి ఇప్పటి వరకు అనేక మార్పులు వచ్చాయి. క్రికెట్‌లో రూల్స్ మారాయి. అనేక నిబంధనలు వచ్చి పడ్డాయి. ట్వంటీ ట్వంటీ వచ్చింది. కొత్తగా ఐపిఎల్ మ్యాచ్‌లు వచ్చాయి. ఇవన్నీ కూడా యువ క్రెటర్లను ఆకర్షిస్తున్నాయి. ఇలా ఎన్ని మార్పులు వస్తున్నా..భారత్ క్రికెట్ వన్నె తగ్గకుండా పోరాడుతున్న స్ఫూర్తి అభినందనీయం. అంతేకాదు.. భారత్ క్రికెట్‌లో కొత్త నీరు నిరంతరంగా ప్రవహిస్తూనే ఉంది. సచిన్ టెండూల్కర్, గంగూలీ, యువరాజ్ సింగ్, జడేజా, వీరేంద్ర సెహ్వాగ్ ఇలా ఎందరో క్రికెటర్లు మన టీమ్ పనితనాన్ని మెరుగు పర్చారు. ధోనీ, విరట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి వారు క్రికెట్ స్వరూపాన్నే మార్చేశారు. ఇక మొన్న జరిగిన టీ ట్వంటీ వరల్డ్ కప్ పోటీల్లో భారత్ మరోమారు సత్తా చాటింది. ఇందులో గమనించాల్సిన విషయం ఏమంటే సంజూ శంసన్ విశ్వరూపం. అతడి ఆటతీరు చూడగానే సమయాను కూలంగా ధోనీలా, విరాట్‌లా, రోహిత్ శర్మలా విజృంభించగల నైపుణ్యం కనిపించింది. అన్నింటికి మించి అతను చేసిన ఓ చిన్న పని భారత ఔన్నత్యాన్ని, క్రికెట్ గొప్పతనాన్ని చాటింది. ఇంగ్లడ్తో జరిగిన సెమీస్‌లో సెంచరీ మిస్ అయిన సంజూ శాంసన్ మ్యాన్ ఆఫ్‌ది మ్యా,÷–÷–గా ఎన్నికయ్యాడు. కానీ భారత్ విసిరిన 250 పైన పరుగుల ఛాలెంజ్‌లో ఇంగ్లడ్ యువ కిశోరం బెథెల్ అద్భుతంగా రాణించాడు. ఒంటరి పోరుతో సెంచరీతో భారత్‌కు వణుకు పుట్టించాడు. అతను ఔట్ కాకుండా ఉంటే...భారత్ వెనుదిరుగేదే. సంజూ శాంసన్ తనకు దక్కిన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును బెథెల్‌కు అందించారు. అతనే నిజమైన హీరో అని పొగిడారు. సంజూ చేసిన ఈ ఒక్క పనితో భారత్ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటింది. అయితే అదే సంజూను మనం గుర్తించి, జట్టులోకి తీసుకోవడం లో రాజకీయాలు ఆడామని ఒప్పుకోవాల్సిందే. ప్రతిభకు ఏదీ అడ్డం కాదని, క్రీడల్లో రాజకీయాలు ఉండరాదని మనం గుర్తించాలి. అందులే ఇలాంటి వారందరినీ స్ఫూర్తిగా యువతలో కొత్త ఆశలు చిగురింప చేశారు. క్రికెట్‌లోచోటు దక్కేది 11 మందికే అని తెలిసినా భారత యువరక్తం ఇప్పుడు లక్షల్లో శిక్షణ తీసుకుంటున్నారు. తామూ క్రికెటర్లుగా ఎదగాలనుకుంటున్నారు. ఇలాంటి వారు జాతీయ జట్టులో చోటు దక్కించుకోకున్నా, క్రికెట్‌ను నిలబడెతున్నారని తెలుసుకోవాలి. అందుకే ఇప్పుడు ఎక్కడ చూసినా క్రికెట్ కోచింగ్ సెటర్లు వెలిశాయి. ప్రతి ఇంట్లో ఒకరు క్రికెట్ బ్యాట్ పట్టుకుని మైదానంలోకి పరుగెడుతున్నాడు. ఇది ఓ రకంగా ప్రేరణ. యువతకు స్ఫూర్తి. అటు విమెన్ క్రికెట్ అయినా, ఇటు మెన్ క్రికెట్ అయినా ప్రతి ఒక్కరూ



శిక్షణకు దిగుతున్నారు. మొత్తంగా టీమిండియా వరుసగా రెండోసారి, మొత్తంగా మూడో పర్యాయం టీ20 ప్రపంచకప్‌లో చాంపియన్‌గా నిలిచింది. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ వంటి యోధులు ఇప్పుడున్న జట్టుకు వెన్నముక గా నిలిచారు. జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను ముందుండి నడిపించాడు. అవసరమనుకున్న ప్రతిసారీ వికెట్ పడగొట్టి ప్రస్తుత తరంలో ప్రపంచ అత్యుత్తమ బౌలర్‌గా తనపేరును సార్థకం చేసుకున్నాడు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ ఆల్‌రౌండ్ మెరుపులతో టీమిండియా ఆధిపత్యానికి ఎదురులేక పోయింది. జట్టులోని ఆటగాళ్లంతా కలిసికట్టుగా కదంతొక్కి ప్రపంచకప్ సంగ్రామంలో భారత్ మరోమారు విశ్వవిజేతగా ఆవిర్భవించడంలో విశేషంగా దోహదపడ్డారు. సమర్ధ నాయకుడిగా ముందుండి నడిపించిన సూర్యకుమార్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ విజయంతో భారత్‌కు ఐసీసీ ట్రోఫీలు అందించిన దిగ్గజాలు కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ సరసన నిలిచాడు. ప్రపంచ క్రికెట్‌లో ఆధిపత్యాన్ని చాటుకుంటున్న భారత జట్టు సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. కపిల్ డెవిల్స్, ధోనీ సేన, రోహిత్ బృందం అద్భుత విజయాలను మరిపిస్తూ.. మరో విశ్వకప్పును ఒడిసి పట్టుకుంది. న్యూజిలాండ్‌ను ఏకపక్షంగా నిలువరించిన సూర్యకుమార్ సేన యావద్భారతావని గర్వించే ప్రదర్శన కనబరచింది. రెండేళ్ల క్రితం జరిగిన టోర్నీలో టైటిల్ గెలిచిన భారత జట్టు ఈసారి ట్రోఫీ నిలబెట్టుకొని సరికొత్త చరిత్ర సృష్టించింది. మొత్తంగా మూడోసారి ఈ కప్పును దక్కించుకొని మరే జట్టుకూ సాధ్యమవని అరుదైన ఘనతను అందుకొంది. ఈ అద్భుతానికి సాక్షిగా నిలిచిన అహ్మదాబాద్ స్టేడియంలో మూడేళ్లక్రితం వన్డే ప్రపంచకప్ ఫైల్లో ఎదురైన పరాజయ భారాన్ని దించేసుకుంది. ఆతిథ్య జట్టుకు కప్పు దక్కదన్న సెంటిమెంట్‌ను పటాపంచలు చేసింది. ఇలా ఎన్నో రికార్డుల పరంపరలు, మధురస్మృతులను క్రికెట్ అభిమానులకు అందించిన భారత జట్టు విజయం చిరస్మరణీయం. అహ్మదాబాద్ స్టేడియంలో పరుగులను రాబట్టడం కష్టమే అయినా, 255 పరుగుఉల కొట్టి, పటిష్టమైన న్యూజిలాండ్ జట్టును ధీకొటటిన తీరు యువ క్రికెటర్లకు స్ఫూర్తాదాయకం. క్రికెట్ అభిమానలకు విమెన్స్ డే ఆదివారం పండ గనింపింది. రెండేళ్ల క్రితం టీ20 ప్రపంచకప్ గెలిచిన టీమిండియాలోని రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాలాంటి కీలక ఆటగాళ్లు ఇప్పుడు జట్టులో లేరు. అయినా, ఆ సీనియర్లు లేరన్న లోటు లేకుండా యువ క్రికెటర్లు అద్భుతంగా రాణించారు. ఇదే టీమిండియా బలం అని నిరూపించారు. కొత్త రక్తం వస్తూనే ఉంటుందని నిఊపించారు. టీమిండియా ఈసారి టోర్నీ ఆసాంతం అద్భుమైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. టోర్నమెంట్ మొత్తంగా సూపర్–8 దశలో దక్షిణాఫ్రికాతో పరాజయం మినహా అన్ని మ్యాచుల్లోనూ విజయదుందుభి మోగించి సత్తా చాటుకుంది. మూడుసార్లు 250కి పైగా స్కోర్లు నమోదు చేయడం మన జట్టు యువ బ్యాటర్ల సత్తాకు నిదర్శనం. ఛేదన అయినా, లక్ష్యాన్ని నిర్దేశించడంలో అయినా జట్టు రాటుదేలిందనే చెప్పాలి. ఇలాగే కొనసాగితే రేపు జరిగే అనేక పోటీల్లో విజయం మనదే అవుతుంది. ఈ చిరస్మరణీయ గెలుపులో ఆటగాళ్ల పట్టుదల, ప్రతిభకు తోడు కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర ఎనలేనిది.

## ఇరాన్ యుద్ధ ప్రభావంతో ధరల మోత

### గ్యాస్ ధరలు పెరగడంతో పెట్రో ధరలపై ఆందోళన

### ఇప్పటికిప్పుడు ప్రమాదం లేదని వెల్లడించిన కేంద్రం

**న్యూఢిల్లీ,మార్చి 10 ప్రజావినికిడి** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మనదేశ నిత్యావసరాలపై తీవ్ర ప్రభావం చూపించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా పెట్రోల్, గ్యాస్, ఎరువుల దిగుమతులకు ఆటంకం ఏర్పడడంతో, అతి త్వరలోనే వీటి నిల్వలు నిండుకుంటాయని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సంర్భంలో గ్యాస్ ధరలు పెరిగాయి. అలాగే పెట్రో ధరలు పెరుగాయని అంటున్నారు. వీటి ప్రభావంతో నిత్యాసవరాలు కూడా పెరగక తప్పేలా లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం స్పందించింది. ముఖ్యంగా పెట్రోల్ ధరలు పెరుగుతాయనే వార్తలను ఖండించింది. కొంతపాలం పాటు నష్టాలను చమురు కంపెనీలు భరిస్తాయని వెల్లడించింది. రాబోయే 6 నుంచి 8 వారాల వరకు ముడి చమురు, శుద్ధి చేసిన పెట్రోల్ నిల్వలు ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. అలాగే ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు కూడా ప్రస్తుతానికి సరిపోతాయని పేర్కొంది. అయితే గ్యాస్ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 25 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇంతకు ముందు ఈ వ్యవధి 21 రోజులు ఉండేది. మనదేశంలో సగటున ఒక కుటుంబం ఏడాదికి 7 నుంచి 8 సిలిండర్లను మాత్రమే వినియోగిస్తున్నట్టు కేంద్రం పేర్కొంది. లాగే రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సరిపడా ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వెల్లడించింది (ఈ।సబిత్గి÷తిళి।స ÷ఔసతిఇ।బ ఎనిటతిజీ). అయితే ప్రస్తుత భౌగోళిక ఉద్రిక్తతలు, గ్యాస్ సరఫరాలో కోత యూరియా ఉత్పత్తులపై ప్రభావం చూపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం 177.31 లక్షల టన్నుల ఎరువులు నిల్వలున్నట్టు తెలిపింది. వాటిల్లో 59.30 లక్షల టన్నుల యూరియా, 25.13 లక్షల టన్నుల డీఏపీ, 55.87 లక్షల టన్నుల ఎన్‌పీకేఎస్ నిల్వలున్నాయని పేర్కొంది.

## తిరుపతిలో భారీగా గంజాయి పట్టివేత

### 20 కిలో గంజాయితో ..నలుగురు వ్యక్తుల అరెస్ట్



తిరుపతి,**మార్చి 10 ప్రజావినికిడి**

తిరుపతిలో భారీగా గంజాయి పట్టుబడింది. కృష్ణా జిల్లా నుంచి నగరి నియోజకవర్గంలోని ఓజి కుప్పంకు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని తరలిస్తున్నట్లు పక్కా సమాచారంతో వడమాలపేట పోలీసులు తనిఖీలు నిర్వహించి దాదాపు 20 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఈ కేసులో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కృష్ణా జిల్లాకు చెందిన కృష్ణారావు, భవాని.. నగరిలోని ఓజికుప్పం ప్రాంతానికి చెందిన శాంసన్, ఊర్విల్ ఉన్నారు. పోలీసులు వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవలి కాలంలో తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో తరచుగా గంజాయి పట్టుబడటం కలకలం రేపుతోంది. మదనపల్లి ప్రాంతంలో 179 కేజీలు పట్టుబడగా.. మరికొన్ని ప్రాంతాల్లో చిన్న, పెద్ద మొత్తాల్లో గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు రద్దు

### ఉమ్మడి జిల్లా, నగరం, మండల, పంచాయితీల్లోనే నిర్వహణ

### మార్పులను ప్రకటించిన జనసేనాని పవన్ కళ్యాణ్

అమరావతి,**మార్చి 10 ప్రజావినికిడి:**

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మార్పులు చేపట్టినట్లు పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరగప తలపెట్టిన రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎండల తీవ్రత కారణంగా పిఠాపురం ఆవిర్భావ సభను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పవన్ కళ్యాణ్ వివరించారు. ఈసారి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉమ్మడి జిల్లా, నగరం, మండల కేంద్రం, పంచాయతీల్లో ఘనంగా నిర్వహించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. మార్చి 14 జనసైనికులకు, వీర మహిళలకు, పార్టీ నాయకులకు పండగ లాంటి రోజని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అన్నారు.



పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని జనసైనికులు, వీర మహిళలు, నాయకులు, ఉద్యమ సభ్యత్వం పొందినవారి సమక్షంలో ఎగురవేయాలని సూచించారు. పార్టీ సైద్ధాంతిక బలం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఏ విధంగా ముందుకు వెళ్తుందో పార్టీ శ్రేణులకు, ప్రజలకు వివరించాలన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని జనసేన అధినేత పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, ఆహార వితరణ, పర్యావరణ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ సూచించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని మార్చినట్లు జనసేన అధినేత తెలిపారు. ఈ దఫా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయిలో పిఠాపురంలో నిర్వహించాలని తొలుత నిర్ణయించామని.. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉంటాయనే రిపోర్టులను పరిగణనలోకి తీసుకుని.. అందుకు అనుగుణంగా వేడుకల నిర్వహణ స్వరూపాన్ని మార్చామని వివరించారు. ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా కాకుండా జిల్లా, సిటీ, మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. కార్యకర్తల్లో ఉన్న ఉత్సాహాన్ని కొనసాగించేలా ఎక్కడికక్కడ స్థానికంగా వేడుకలను ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

-------

## డ్రైనేజీలో పడి ఊపిరాడక వ్యక్తి మృతి



కాకినాడ,**మార్చి 10 ప్రజావినికిడి** గుర్తు తెలియని వ్యక్తి డ్రైనేజీలో పడి ఊపిరాడక మరణించినట్లు తుని పట్టణ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుని సీతారామ పురం వైయస్సార్ విగ్రహం వద్ద ఉన్న డ్రైనేజ్‌లో వ్యక్తి పడి ఊపిరాడక మరణించినట్లు నిర్ధారించారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతదేహాన్ని తుని ఏరియా ఆసుపత్రిలో భద్రపరిచినట్లు సీఐ తెలిపారు. మృతుడి ఒంటిపై మెరూన్ కలర్ పువ్వులు కలవి ఫుల్ హ్యాండ్ షర్ట్, లైట్ కలర్ జీన్స్ ఫాంట్ ధరించి ఉన్నాడు. వయస్సు 45 నుండి 50 సంవత్సరాల వయస్సు కలిగి ఉన్నాడు. మృతుల ఆచూకీ తెలిసినవారు ఫోన్ నెంబర్స్ .9440796572, 6281500904 సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## న్యాయవ్యవస్థ అవినీతి పాఠ్యాంశం తొలగించాం

### పుస్తకాన్ని అందుబాటులో లేకుండా చేశాం -సుప్రీం కోర్టుకు ఎన్‌సిఇఆర్‌టి బహిరంగ క్షమాపణలు

**న్యూఢిల్లీ,మార్చి 10 ప్రజావినికిడి**

8వ తరగతి సోషల్ పాఠ్యపుస్తకంలో వివాదాస్పద అధ్యాయంపై 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం సుప్రీంకోర్టుకి బహిరంగ క్షమాపణలు తెలిపింది. న్యాయవ్యవస్థలో 'అవినీతి'గురించి పాఠ్యపుస్తకంలో ప్రస్తావించడంపై సుప్రీంకోర్టు రెండు వారాల క్రితం ఎన్‌సిఇఆర్‌టిని మందలించిన సంగతి తెలిసిందే. ఈ అధ్యాయంపై సుమోటోగా కేసు నమోదు చేసిన సుప్రీంకోర్టు.. పాఠ్యపుస్తకాన్ని ఉపసంహరించుకోవాలని ఆదేశించింది. దీంతో ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఎన్‌సిఇఆర్‌టి డైరెక్టర్ , సభ్యులు పుస్తకంలో ప్రకటించిన అధ్యాయానికి బేషరతుగా, తగిన అర్హతతో కూడిన క్షమాపణలు చెబుతున్నాం. మొత్తం పుస్తకం ఉపసంహ రించబడింది. అందుబాటులో లేదని పేర్కొంది. ఈ కారణంగా కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. సభ్యుల అవగాహనకు అభినందిస్తున్నాం అని పేర్కొంది. విద్యా సమాచారంలో ఖచ్చితత్వం,




సున్నితత్వం మరియు బాధ్యతతో కూడిన అత్యున్నత ప్రమాణాలను నిర్వహించడానికి ఎన్‌సిఇఆర్‌టి కట్టుబడి ఉందని పేర్కొంది. వివరాల్లోకి వెళితే.. జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకంలో 'న్యాయవ్యవస్థలో అవినీతి'ని పాఠ్యాంశంగా చేర్చటం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఆ పుస్తకంపై దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు బ్లాంకెట్ బ్యాన్ విధించిన రెండు వారాల తర్వాత ఈ వివాదంపై ఎన్‌సీఈఆర్‌టీ స్పందించింది. సోమవారం బహిరంగ క్షమాపణలు చెప్పింది. పుస్తకం మొత్తాన్ని ఉపసంహరించుకున్నామని వెల్లడించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం ఆ పుస్తకాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవడం జరిగింది. అది ఇప్పుడు అందుబాటులో లేదు' అని స్పష్టం చేసింది. పాఠ్యాంశంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ పాఠ్యాంశాన్ని న్యాయ వ్యవస్థపై ప్రణాళికాబద్ధమైన, లోతైన దాడిగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అభివర్ణించారు. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ఈ భూమ్మీద ఎవరినీ అనుమతించ నని తేల్చి చెప్పారు. బుక్‌పై నిషేధం విధించారు. అన్ని కాపీలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాదు.. ఆన్‌లైన్ ద్వారా పుస్తకం మొత్తం లేదా దాని భాగాలను షేర్ చేయటంపై కూడా చీఫ్ జస్టిస్ నిషేధం విధించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి, ఎన్‌సీఈఆర్‌టీ ఛైర్మన్‌కు నోటీసులు జారీ చేశారు.

## హామీ మేరకు అంగన్‌వాడీలను ఆదుకోవాలి

### జీతాలు పెంచి వెంటనే అమలు చేయాలి -అంగన్‌వాడీ ప్రతినిధుల డిమాండ్

**విజయవాడమార్చి 10 ప్రజావినికిడి**

ఇటీవల అంగన్‌వాడీ ఉద్యోగులు మరోమారు కదం తొక్కారు. వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అయితే వారి సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రకటించారు. నిజానికి వేతనాలు పెంచుతామని, వారి సమస్యలు పరిష్కరిస్తామని ప్రతిపక్షంలో ఉండగా టిడిపి హామీలు గుప్పించింది. కానీ కూటమి అధికారంలోకి వచ్చాక నిర్బంధం విధించడం దారుణం. శాంతియుతంగా మహా ధర్నా నిర్వహించి, శిబిరంలోనే నిద్రిస్తున్న వెయ్యిమందికిపైగా మహిళల పట్ల అమానుషంగా వ్యవహరించింది. పిన్నులతో గుచ్చడం, తాళ్లు వేసి, ముసుగుగుడ్డ కప్పి బలవంతంగా వ్యానుల్లో కుక్కడం, బ్యాగులు, సెల్‌ఫోన్లు సైతం తీసుకోనీయకపోవడం, అరెస్టు చేసి వంద కిలోమీటర్లకు పైగా దూరంలోని ప్రాంతాలకు తరలించడం చూశాం. దీనిపై సిఎం చంద్రబాబు ఎక్కడా కనీసం విచారం ప్రకటించలేదు. అంగన్‌వాడీ ఉద్యోగుల నియామకంలో కాంట్రాక్టర్లు, ఏజెంట్లు వంటి మధ్యవర్తులెవరూ ఉండరు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రెగ్యులర్ ఉద్యోగుల్లో చిట్టచివర ఉన్న వారికి చెల్లించే కనీస వేతనం, డిఎ, ఇతర అలవెన్సులు కలిపి రూ.26 వేలు ఇవ్వాలి. కార్మికులకు



పిఎఫ్, ఇఎస్ఐ, పెన్షన్ అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత. ఇవేవీ వారికి అమలు చేయడం లేదు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే వేతనం కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని నాటి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాటమార్చి, అంగన్‌వాడీ ఉద్యమంపై ఎస్మా ప్రయోగించి అప్రతిష్ట పాలైంది. 42 రోజుల సమ్మె అనంతరం సమస్యలపై ఒప్పందం చేసుకుంది.

నాటి ఉద్యమానికి మద్దతు ప్రకటించి, మెరుగైన వేతనాలిస్తామని ఊరూవాడా శిబిరాల్లో ప్రకటించిన టిడిపి కూటమి నేతలు ఇప్పటికైనా మాట నిలబెట్టుకోవాలి. చట్టసభా వేదికగా మంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నారు.

2024 జూన్ నుంచి వేతనం పెంచుతామని గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని సైతం కూటమి ప్రభుత్వం అమలు చేయలేదు. తెలంగాణలో రూ.2,150 అధిక వేతనం ఇస్తున్నారు. మరో రూ.5 వేలు పెంచుతామని ఆ రాష్ట్ర మంత్రి ప్రకటించారు. చాలా రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. ఏడేళ్లుగా వేతనాలు పెరగకపోవడం, ధరలు విపరీతంగా పెరగడంతో జీవనం దుర్భరంగా మారడం, అధికారంలోకి వచ్చి 22 నెలలైన తరువాత కూడా సర్కారులో చలనం లేకపోవడం వల్లే మహాధర్నాకు దిగామరి అంగన్‌వాడీలు అన్నారు. పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించడం, చిన్నారులకు ప్రీప్రైమరీ విద్యను అందించడం, ప్రభుత్వ పథకాలన్నీ క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న అంగన్‌వాడీలను నిర్లక్ష్యం చేయడం తగదు. ఉమ్మడి ఏపిలో గుర్రాలతో తొక్కించి అప్రతిష్టను మూటగట్టుకున్న గత అనుభవాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం మరచిపోరాదు. కార్మికులను, కష్టజీవులను అణచివేయాలని చూస్తే ఉద్యమాలు ఎగసిపడతాయన్నది గుర్తించాలని అంగన్‌వాడీ ప్రతినిధులు అన్నారు.



# ఇషాన్ కిషన్ కాబోయే భార్య ఈమెనే!

భారత యువ క్రికెటర్ ఇషాన్ కిషన్.. మైదానంలో తన మెరుపు బ్యాటింగ్‌తోనే కాకుండా తన వ్యక్తిగత జీవితంతోనూ వార్తల్లో నిలుస్తున్నాడు. ముఖ్యంగా 2026 టీ20 ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా ఘనవిజయం సాధించిన తర్వాత ఇషాన్ కిషన్ తన ప్రియురాలు అదితి హుండియాతో కలిసి సంబరాలు చేసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో ఇప్పుడు సెన్సేషన్‌గా మారాయి.భారత యువ క్రికెటర్ ఇషాన్ కిషన్.. మైదానంలో తన మెరుపు బ్యాటింగ్‌తోనే కాకుండా తన వ్యక్తిగత జీవితంతోనూ వార్తల్లో నిలుస్తున్నాడు. ముఖ్యంగా 2026 టీ20 ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా ఘనవిజయం సాధించిన తర్వాత ఇషాన్ కిషన్ తన ప్రియురాలు అదితి హుండియాతో కలిసి సంబరాలు చేసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో ఇప్పుడు సెన్సేషన్‌గా మారాయి. టీమిండియా ఓపెనర్ ఇషాన్ కిషన్, ప్రముఖ మోడల్ అదితి హుండియా గత కొంతకాలంగా లవ్‌లో ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం వీరిద్దరి మధ్య వయసు వ్యత్యాసం గురించి సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. ఇషాన్ అభిమానులు ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే.. ఇషాన్ కిషన్ తన ప్రియురాలు అదితి కంటే వయసులో చిన్నవాడు. టీమ్‌ఇండియా క్రికెటర్ ఇషాన్ కిషన్ 1998లో జన్మించాడు. కానీ, ఆయన ప్రేయసి అదితి హుండియా మాత్రం 1997లో జన్మించింది. వీరిద్దరి మధ్య ఒక సంవత్సరం వయసు వ్యత్యాసం ఉంది. సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజ క్రికెటర్ల బాటలోనే ఇషాన్ కూడా తనకంటే వయసులో పెద్దదైన మహిళతో ప్రేమలో పడటం విశేషం. ఎవరీ అదితి హుండియా రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందిన అదితి హుండియా ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె ఒక ప్రముఖ మోడల్, వ్యాపారవేత్త. 2017లో మిస్ ఇండియా ఫైనలిస్ట్‌గా నిలిచిన అదితి, 2018లో 'మిస్ దివా సుప్రానేషనల్' టైటిల్‌ను గెలుచుకున్నారు. అదే విధంగా 2019లో అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. ఐపీఎల్ మ్యాచ్‌ల నుంచి అంతర్జాతీయ మ్యాచ్‌ల వరకు ఇషాన్‌కు మద్దతుగా ఆమె ఎప్పుడూ స్టేడియంలో కనిపిస్తూనే ఉంటారు. తాజాగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన 2026 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై భారత్ చారిత్రాత్మక విజయం సాధించింది. ఈ కీలక మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ హాఫ్ సెంచరీతో అదరగొట్టారు. భారత్ ట్రోఫీ గెలిచిన తర్వాత, మైదానంలో ఇషాన్ తన కుటుంబ సభ్యులు, అదితితో కలిసి దిగిన ఫోటోలు వైరల్ అయ్యాయి. వీరిద్దరి కెమిస్ట్రీని చూసి అభిమానులు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



# అర్ష్‌దీప్ సింగ్‌కు ఐసీసీ ఫైన్..!

టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌కు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) భారీ షాక్ ఇచ్చింది. టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ మ్యాచ్ సందర్భంగా.. ఐసీసీ ప్రవర్తన నియమావళి ఉల్లంఘించినందుకు గానూ అతడికి జరిమానా విధించింది. అతడి మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత విధించింది. అంతేకాదు అతడి అకౌంట్‌లో ఓ డీమెరిట్ పాయింట్‌ను కూడా చేర్చింది.మార్చి 8వ తేదీ, ఆదివారం రోజున అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 11వ ఓవర్‌ను.. భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్ వేశాడు. అప్పుడు క్రీజ్‌లో న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ ఉన్నాడు. ఇక అర్ష్‌దీప్ సింగ్ వేసిన రెండు బంతులను వరుసగా డారిల్ మిచెల్ సిక్సర్లుగా మలిచాడు. దీంతో అర్ష్‌దీప్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. ఆ తరువాత వేసిన మూడవ బంతిని మిచెల్ షాట్ ఆడగా.. బాల్‌ను అర్ష్‌దీప్ ఆపాడు. వెంటనే బాల్‌ను వికెట్ల పైకి విసరకుండా మిచెల్ పైకి విసిరాడు. దీనిపై మిచెల్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఏంటి అన్నట్లుగా అర్ష్‌దీప్ సింగ్‌ను ప్రశ్నించాడు. అర్ష్‌దీప్ మాత్రం ఏమీ పట్టించుకోకుండా, కనీసం సారీ చెప్పకుండా తిరిగి తరువాత బంతిని వేసేందుకు వెళ్లిపోయాడు. అయితే.. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాత్రం డారిల్ మిచెల్ వద్దకు వెళ్లి అతడికి సర్దిచెప్పాడు. అంపైర్ నచ్చజెప్పడంతో ఓవర్ పూర్తి కాగానే మిచెల్‌కు అర్ష్‌దీప్ సింగ్ క్షమాపణ చెప్పాడు. తాను కావాలని బంతిని విసరలేదని, బాల్ స్వింగ్ అయి మిచెల్‌ను తాకిందని, ఇందుకు అతడికి సారీ చెప్పినట్లు మ్యాచ్ అనంతరం అర్ష్‌దీప్ సింగ్ చెప్పాడు. అయితే ఐసీసీ ప్రవర్తన నియమావళి ఉల్లంఘించినందుకు గానూ అర్ష్‌దీప్ సింగ్‌కి జరిమానా విధించింది. అతడి మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత విధించింది. అంతేకాదు అతడి అకౌంట్‌లో ఓ డీమెరిట్ పాయింట్‌ను కూడా చేర్చింది.

# టీమ్‌ఇండియాకు బీసీసీఐ భారీ నజరానా



టీ20 ప్రపంచకప్‌లో విశ్వవిజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) భారీ నగదు బహుమతిని ప్రకటించింది. 2026 ఐసీసీ టీ20 ప్రపంచకప్‌ను విజయవంతంగా కైవసం చేసుకున్న టీమ్‌ఇండియాకు మొత్తం రూ.131 కోట్ల నజరానా ఇవ్వనున్నట్లు బీసీసీఐ మంగళవారం వెల్లడించింది. ఈ మొత్తాన్ని జట్టులోని ఆటగాళ్లు, కోచింగ్ స్టాఫ్, ఇతర సపోర్ట్ సిబ్బందికి పంచనున్నారు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై భారత్ అద్భుత విజయం సాధించింది. కీలక మ్యాచ్‌లో భారత జట్టు సమష్టి ప్రదర్శనతో 96 పరుగుల భారీ తేడాతో కివీస్‌ను ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ విజయంతో భారత్ వరుసగా రెండోసారి టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకోవడమే కాకుండా టోర్నీ చరిత్రలోనే అరుదైన రికార్డును కూడా నెలకొల్పింది. ఈ విజయం ద్వారా టీమ్‌ఇండియా టీ20 ప్రపంచకప్‌ను మొత్తం మూడు సార్లు గెలిచిన తొలి జట్టుగా నిలిచింది. గతంలో 2007లో తొలి టీ20 ప్రపంచకప్‌ను గెలిచిన భారత్, తర్వాత మళ్లీ 2024లో టైటిల్ సాధించింది. ఇప్పుడు 2026లో మరోసారి విజేతగా నిలిచి ప్రపంచ క్రికెట్‌లో తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించింది. జట్టు అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా బీసీసీఐ ఈ భారీ నగదు బహుమతిని ప్రకటించింది. రూ.131 కోట్ల మొత్తం నగదును ప్రధానంగా 15 మంది ఆటగాళ్లకు ఇవ్వనున్నారు. అదనంగా ప్రధాన కోచ్, సహాయక కోచ్‌లు, ఫిజియో, ట్రైనర్లు, ఇతర సపోర్ట్ స్టాఫ్‌కు కూడా వారి హోదా ఆధారంగా వాటాలను కేటాయించనున్నారు. టీమ్‌ఇండియా ఈ విజయంతో ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానుల ప్రశంసలు అందుకుంది. టోర్నమెంట్ మొత్తం భారత జట్టు స్థిరమైన ప్రదర్శనతో ముందుకు సాగింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో సమతూకంగా రాణిస్తూ ప్రత్యర్థి జట్లపై ఆధిపత్యం చాటింది.

# ప్రమాదంలో కోచ్ దిలీప్ భవితవ్యం



టీ20 ప్రపంచకప్ 2026లో భారత జట్టు తిరుగులేని విజయాన్ని సాధించి ముచ్చటగా మూడోసారి విశ్వవిజేతగా నిలిచింది. ఈ చారిత్రాత్మక విజయం తర్వాత ఆటగాళ్లపై కాసుల వర్షం కురుస్తోంది. అజేయంగా టోర్నీని ముగించిన సూర్యకుమార్ యాదవ్ సేనకు బీసీసీఐ ఇప్పటికే రూ.131 కోట్ల భారీ నజరానా ప్రకటించింది. అయితే, ఒకవైపు ఈ సంబరాలు జరుగుతుండగానే.. మరోవైపు జట్టులోని ఒక కీలక వ్యక్తి భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఆయనే టీమిండియా ఫీల్డింగ్ కోచ్ టి.దిలీప్.భారత జట్టు ప్రపంచకప్ గెలిచినప్పటికీ, టోర్నీ పొడవునా టీమిండియా ఫీల్డింగ్ తీరు విమర్శలకు గురైంది. ఈ టోర్నీలో అత్యధిక క్యాచ్‌లు చేజార్చిన జట్టుగా భారత్ నిలవడం ఆందోళన కలిగిస్తోంది. ఫైనల్‌లో కూడా ఫీల్డింగ్ తప్పిదాలు స్పష్టంగా కనిపించాయి. 2021 నుంచి జట్టుతో ఉన్న టి. దిలీప్ కాంట్రాక్ట్ జూన్ 2026తో ముగియనుంది. ఈ నేపథ్యంలో, అతనిని కొనసాగిస్తారా లేక కొత్త ముఖాన్ని వెతుక్కుంటారా అన్నది ఇప్పుడు బీసీసీఐ ముందున్న పెద్ద ప్రశ్న. వాస్తవానికి, టి.దిలీప్ ప్రస్థానం ఎన్నో మలుపులతో సాగింది. రాహుల్ ద్రవిడ్ హయాంలో ఎంట్రీ ఇచ్చిన ఆయన, 2024 టీ20 వరల్డ్ కప్ తర్వాత తప్పుకోవాల్సి ఉంది. అయితే అప్పుడు ఆయన పదవీకాలాన్ని మార్చి 2025 వరకు పొడిగించారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఫీల్డింగ్ వైఫల్యాల వల్ల మధ్యలోనే ఆయనను తొలగించినప్పటికీ, కెప్టెన్ రోహిత్ శర్మ జోక్యం చేసుకుని గౌతమ్ గంభీర్, బోర్డుని రిక్వెస్ట్ చేయడంతో దిలీప్‌కు మరో ఏడాది ఎక్స్‌టెన్షన్ లభించింది. ఇంగ్లాండ్ పర్యటన నుంచి ఆయన మళ్లీ బాధ్యతలు చేపట్టారు. కానీ ఇప్పుడు వరల్డ్ కప్ ముగియడం, ఫీల్డింగ్ ప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో బోర్డు పునరాలోచనలో పడింది. గతంలోనే టి.దిలీప్‌కు ప్రత్యామ్నాయంగా విదేశీ ఫీల్డింగ్ కోచ్ కోసం బీసీసీఐ వేట సాగించింది. కానీ సరైన అభ్యర్థి దొరకకపోవడంతో మళ్లీ దిలీప్‌కే అవకాశం ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన దిలీప్, 2007 నుంచి 2019 వరకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో, ఆపై ఎన్ సీఏలో పనిచేసిన అనుభవం ఉన్నప్పటికీ.. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో ఇతర జట్లతో పోటీ పడాలంటే మరింత అధునాతన ఫీల్డింగ్ మెళకువలు అవసరమని బోర్డు భావిస్తోంది. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కోసం కూడా కొత్త కోచ్‌ల కోసం దరఖాస్తులు ఆహ్వానించడం చూస్తుంటే, టీమిండియా ప్రధాన జట్టులోకి కూడా కొత్త ఫీల్డింగ్ కోచ్ వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# స్వయంకృతపరాధంతో న్యూజిలాండ్ ఓటమి

**● టీమిండియా మాజీ వికెట్ కీపర్ సబా కరీం**

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో న్యూజిలాండ్ స్వయంకృతపరాధంతో విజేతగా నిలవలేకపోయిందని టీమిండియా మాజీ వికెట్ కీపర్ సబా కరీం అన్నాడు. వ్యూహాత్మక తప్పిదాలతో ఐసీసీ టైటిల్ గెలిచే అవకాశాన్ని చేజార్చుకుందని అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ చేసిన మూడు తప్పిదాలు ఆ జట్టు ఓటమిని శాసించాయని తెలిపాడు. అహ్మదాబాద్ వేదికగా ఆదివారం జరిగిన ఫైనల్లో భారత్ 96 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన సంగతి తెలిసిందే. ఈ గెలుపుతో టీమిండియా వరుసగా రెండో టైటిల్ గెలవడంతో పాటు మూడో ట్రోఫీని ఖాతాలో వేసుకుంది. అంతేకాకుండా సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ గెలిచిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించింది. మరోవైపు న్యూజిలాండ్ మరోసారి రన్నరప్‌గా సరిపెట్టుకుంది. ఓ యూట్యూబ్ ఛానెల్ వేదికగా ఫైనల్ మ్యాచ్‌ను విశ్లేషించిన సబా కరీం అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుందని చెప్పాడు. 'సౌతాఫ్రికాతో మ్యాచ్‌లో న్యూజిలాండ్ ప్రదర్శించిన వ్యూహాత్మక చాతుర్యం ఫైనల్లో కనిపించలేదు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడమే న్యూజిలాండ్ చేసిన మొదటి తప్పు. ఈ ప్రపంచకప్‌లో భారత్ ఒకే ఒక్క మ్యాచ్‌లో ఓడింది. అది కూడా అహ్మదాబాద్ వేదికగానే సౌతాఫ్రికాతో ఛేజింగ్‌లో తెలిపోయింది. అది తెలిసి కూడా న్యూజిలాండ్ బౌలింగ్ ఎంచుకొని తప్పిదం చేసింది. న్యూజిలాండ్ ముందుగా బ్యాటింగ్ చేయాల్సింది. కానీ వారు మంచి అవకాశాన్ని చేజార్చుకున్నారు.రైట్ ఆర్మ్ ఆఫ్ బ్రేక్ బౌలర్ అయిన కోల్ మెక్కాన్చీని తుది జట్టు నుంచి తప్పించడం న్యూజిలాండ్ చేసిన రెండో తప్పిదం. సౌతాఫ్రికాతో మ్యాచ్‌లో మెక్కాన్చీని అద్భుత బౌలింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. గ్లేన్ ఫిలిప్స్‌ను రెండో ఓవర్‌లో బౌలింగ్ చేయించడం న్యూజిలాండ్ చేసిన తప్పిదం. ఆ ఓవర్‌లో అతను ఐదు పరుగులే ఇచ్చినా.. మళ్లీ బౌలింగ్ ఇవ్వలేదు.కెప్టెన్‌గా మిచెల్ సాంట్నర్ మైదానంలో చేసిన మూడు అతి పెద్ద వ్యూహాత్మక తప్పిదాలు ఇవే. అతను ఇలా చేయడం వింతగా అనిపించింది.



# ఫైట్ మాస్టర్‌తో గోపీచంద్ క్రేజీ ప్రాజెక్ట్!

టాలీవుడ్ స్టార్ హీరోల్లో రేసులో వెనకబడి ఉన్న స్టార్ గోపీచంద్. మ్యాచో మ్యాన్‌గా పేరు తెచ్చుకున్న ఈ హీరో గత కొంత కాలంగా భారీ కమర్షియల్ బ్లాక్ బస్టర్ కోసం ఎదురు చూస్తున్నారు. హీరోగా కెరీర్ ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ కమర్షియల్ స్టార్‌ల జాబితాలో చేరలేకపోతున్నారు. టీ.కృష్ణ వారసుడిగా అరంగేట్రం చేసినా మొదట్లో చూపించిన స్థాయిలో వేగం చూపించలేకపోతున్నారు. సక్సెస్‌లు కూడా అదే స్థాయిలో ఆయనతో దోబూచులాడుతున్నాయి.

తన తరువాతే కెరీర్ స్టార్ట్ చేసిన హీరోలంతా రేసులో ఓవర్ టేక్ చేసేసి ముందుకు దూసుకుపోతున్నా గోపీచంద్‌కు మాత్రం కాలం కలిసి రావడం లేదు. దీంతో ఇప్పటి వరకు స్టార్స్ జాబితాలో చేరే కమర్షియల్ బ్లాక్ బస్టర్‌ని దక్కించుకునే పనిలో ఉన్నారు. –ఘాజీ– ఫేమ్ సంకల్ప్ రెడ్డితో ప్రస్తుతం ఓ భారీ సినిమాకు శ్రీకారం చుట్టారు. ఇది గోపీచంద్ నటిస్తున్న 33వ సినిమా. దీన్ని భారీ స్థాయిలో ప్లాన్ చేశారు. సంకల్ప్ రెడ్డి –ఘాజీ– తరువాత మళ్లీ ఆ స్థాయి సక్సెస్‌ని సొంతం చేసుకోలేకపోయారు. దీంతో ఈ సారి ఎలాగైనా షూర్ షాట్ బ్లాక్ బస్టర్‌ని ఖాతాలో వేసుకుని మళ్లీ ట్రాక్‌లోకి రావాలనే ప్రయత్నాల్లో భాగంగా ఈ మూవీని అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. రీతువర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. 25 రోజుల పాటు క్లైమాక్స్‌ని షూట్ చేయబోతున్నారు. దీనికి ముగ్గురు ఫైట్ మాస్టర్లు వర్క్ చేస్తున్నారు. సంకల్ప్, గోపీచంద్ గత చిత్రాలకు పూర్తి భిన్నంగా హై ఓల్టేజ్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీ ఇంటర్వెల్ బ్యాంగ్ కూడా సరికొత్తగా ఉంటుందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ మూవీతో పాటు గోపీచంద్ మరో భారీ యాక్షన్ డ్రామాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. ఈ మూవీ ద్వారా క్రేజీ ఫైట్ మాస్టర్ వెంకట్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. గోపీచంద్‌ని దృష్టిలో పెట్టుకునే సరికొత్త నేపథ్యంలో ఆయన కథని రాసుకున్నారట. ఇటీవలే ఆయనకు వినిపించడం, ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చేయడం జరిగిందని తెలిసింది. ఈ భారీ యాక్షన్ డ్రామాని –యాత్ర– మూవీని నిర్మించిన 70 ఎం.ఎం బ్యానర్‌పై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మించనున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ మొదలు పెట్టిన టీమ్ ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్‌ని జూన్ నుంచి ప్రారంభించాలని ప్లాన్ చేస్తోందట. ఇందులో గోపీచంద్‌కు జోడీగా నటించే హీరోయిన్ ఎవరు? కీలక పాత్రల్లో ఎవరెవరు నటిస్తారు? వంటి వివరాలతో పాటు సాంకేతిక నిపుణుల వివరాల్ని టీమ్ త్వరలోనే అధికారికంగా వెల్లడించనుంది.

# ‘రణబాలి‘ సాంగ్ కి పెరుగుతూపోతున్న క్రేజ్!



‘రణబాలి‘ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అటు విజయ్ దేవరకొండ అభిమానులు .. ఇటు రష్మిక ఫ్యాన్స్ ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. పెళ్లి తరువాత వాళ్లిద్దరి కాంబినేషన్ లో వస్తున్న మొదటి సినిమా ఇది కావడమే అందుకు కారణం. ఇటీవల విజయ్ దేవరకొండ – రష్మిక పెళ్లి సందర్భంగా, ఈ సినిమా నుంచి ఒక సాంగ్ వీడియోను విడుదల చేశారు. ఇది పెళ్లి నేపథ్యంలో చిత్రీకరించిన పాట కావడం విశేషం.

‘ఏందయ్యో సామి‘ అంటూ ఈ పాట సాగుతుంది. అజయ్ – అతుల్ స్వరపరిచిన ఈ బాణీ, యూత్ కి చాలా ఫాస్టుగా కనెక్ట్ అయింది. రొమాంటిక్ మెలోడీగా సాగే ఈ పాటను చాలా అందంగా చిత్రీకరించారు. సాహిత్యం పరంగా కూడా ఈ పాట మంచి మార్కులు కొట్టేసింది. పెళ్లి సందర్భంలో వచ్చిన పాట కావడం వలన, ఈ పాట ఎక్కువమందికి రీచ్ అయ్యుండొచ్చని కొంతమంది అనుకున్నారు. అయితే రోజులు గడుస్తున్నా కొద్దీ ఈ పాటను ఆస్వాదించేవారి సంఖ్య పెరుగుతూ వెళ్లడం విశేషం. యూత్ ఇప్పుడు ఈ సాంగ్ ను ఎక్కువగా వింటోంది .. చూస్తోంది. ఈ మధ్య కాలంలో వచ్చిన మధురమైన మెలోడీగా ఈ పాటను గురించి చెప్పుకుంటున్నారు. ఆంగ్లేయుల కాలంలో వారి అరాచకాన్ని ఎదిరించి నిలిచిన ఒక రాయలసీమ వీరుడి కథ ఇది. ఆయన భార్య జయమ్మ పాత్రలో రష్మిక కనిపించనుంది. సెప్టెంబర్ 11వ తేదీన ఈ సినిమాను భారీస్థాయిలో విడుదల చేయనున్నారు.

# ఇన్‌స్టా వేధింపులు..

## పోలీసులకు ఫిర్యాదు చేసిన లావణ్య త్రిపాఠి



ప్రముఖ నటి లావణ్య త్రిపాఠి కొణిదెల సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న వేధింపులపై కఠిన చర్యలకు ఉపక్రమించారు. తనను, తన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని అసభ్యకర పోస్టులు, కామెంట్లు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆమె హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు.గత కొంతకాలంగా ‘పర్పుల్ క్రెయాన్ 00’ అనే ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా తన వ్యక్తిగత జీవితం, నైతిక విలువలను కించపరిచేలా పోస్టులు పెడుతున్నారని లావణ్య తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అత్యంత అసభ్య పదజాలంతో కామెంట్లు చేస్తూ తన ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని ఆమె పోలీసులకు వివరించారు. ఈ వేధింపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వివాదాస్పద పోస్టులను వెంటనే తొలగించాలని ఆమె కోరారు.లావణ్య ఫిర్యాదును స్వీకరించిన సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఐటీ చట్టంలోని సెక్షన్ 67తో పాటు, భారత న్యాయ సంహిత (దీచీూ)లోని సెక్షన్లు 78, 79 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సదరు ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను నిర్వహిస్తున్న నిందితులను గుర్తించేందుకు సాంకేతిక ఆధారాలతో విచారణ జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

# సమ్మర్ వేళ హీట్ పుట్టిస్తున్న ప్రభాస్ బ్యూటీ!



సీజన్ కి తగ్గట్టుగా ఫాలోవర్స్ ను పెంచుకోవడానికి అటు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ మరింత క్రేజ్ దక్కించుకుంటున్నారు సెలబ్రిటీలు. ముఖ్యంగా అకౌంట్ ఉంటే చాలు తమ అందాలు ఆరబోస్తూ.. అటు దర్శక నిర్మాతల కంట్లో కూడా పడుతున్నారని చెప్పాలి. ఈ క్రమంలోనే ఎంతోమంది హీరోయిన్స్ సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ గ్లామర్ వలకబోస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు . పైగా పబ్లిక్ ఈవెంట్లలో, సినిమా ఫంక్షన్లలో సందడి చేసిన ఈ ముద్దుగుమ్మలు. అందుకు సంబంధించిన ఫోటోలను తాజాగా తమ ఇంస్టాగ్రామ్ ఖాతాల ద్వారా షేర్ చేస్తూ అభిమానులకు మంచి అందాల ట్రీట్ ఇస్తున్నారని చెప్పాలి.దిలా ఉండగా తాజాగా ప్రభాస్ బ్యూటీగా పేరు దక్కించుకున్న రిద్ధీ కుమార్.. ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకున్న కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో మరింత వైరల్ గా మారుతున్నాయి. హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన స్లీవ్ లెస్ లెహంగా ధరించిన ఈమె.. ముత్యాలతో అద్భుతంగా రూపొందించిన ఈ డ్రెస్. తన మేనిఛాయతో అందాలు ఒలకబోస్తూ ప్రేక్షకులను మరింత మెస్మరైజ్ చేస్తోంది. ముఖ్యంగా నెక్ ను గ్రీన్ కలర్ స్టోన్ చైన్ తో ఫుల్ ఫిల్ చేసింది. మొత్తానికైతే రిద్ధీ కుమార్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు. తన అందాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తూ సమ్మర్ వేళ మరింత హీట్ పుట్టిస్తుంది అని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు ఇకపోతే తాజాగా నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఒక ఈవెంట్ కి హాజరైన ఈమె. అక్కడ వివిధ రంగాలలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి అవార్డులు అందుకున్న మహిళలను కలిసినందుకు తాను ఎంతో గర్వంగా ఫీల్ అవుతున్నాను అంటూ క్యాప్షన్ గా రాసుకొచ్చింది. ఇక ప్రస్తుతం రిద్ధీ కుమార్ షేర్ చేసిన ఈ ఫోటోలు, ఇచ్చిన క్యాప్షన్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. మహారాష్ట్రలోని షిర్డి సమీపంలో ఉన్న కోపర్గావ్ ప్రాంతంలో ఒక సైనిక కుటుంబంలో జన్మించింది. ఈమె తండ్రి భారత సైన్యంలో అధికారి కాగా, ఈమె పూణేలోని ఫెర్గ్యూసన్ కళాశాల నుండి తత్వశాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీ అందుకుంది. సినిమాలోకి రాకముందు మోడల్ గా పనిచేసిన ఈమె.. పలు ఫ్యాషన్ షోలు , ప్రాంతీయ అందాల పోటీల్లో పాల్గొనింది. 2018లో రాజ్ తరుణ్ సరసన లవర్ అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈమె.. ఆ తర్వాత విరాజ్ అశ్విని సరసన అనగనగా ఓ ప్రేమ కథలో కనిపించింది. ఇకపోతే ప్రసిద్ధ క్యాడ్బరీ డైరీ మిల్క్ యాడ్ లో కూడా కనిపించిన రిద్ధీ ఇటీవల ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వచ్చిన ది రాజా సాబ్ సినిమాలో హీరోయిన్ గా నటించి ఆకట్టుకుంది. ఇందులో రిద్ధీ తో పాటు నిధి అగర్వాల్ , మాళవిక మోహనన్ కూడా నటించిన విషయం తెలిసిందే. అటు టెలివిజన్ సిరీస్ లలో కూడా నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది రిద్ధీ కుమార్.





# ‘ఉస్తాద్ భగత్ సింగ్‘కు యు /ఏ సర్టిఫికెట్...

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ‘ఉస్తాద్ భగత్ సింగ్‘ సినిమా విడుదలకు రంగం సిద్ధమైంది. తాజాగా ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్ సీ) ఈ సినిమాకు యు /ఏ సర్టిఫికేట్ జారీ చేసింది. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ ఓ కొత్త పోస్టర్‌తో అధికారికంగా ప్రకటించింది.ఈ సినిమా రన్ టైమ్ 2 గంటల 29 నిమిషాలుగా ఖరారైంది. హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు.వాస్తవానికి ఈ సినిమాను మార్చి 26న విడుదల చేయాలని మొదట భావించారు. అయితే, అదే తేదీకి రావాల్సిన ‘టాక్సిక్‘ అనే మరో సినిమా వాయిదా పడటంతో, ఆ స్లాట్‌ను ‘ఉస్తాద్ భగత్ సింగ్‘ దక్కించుకుంది. దీంతో ఉగాది పండుగను పురస్కరించుకుని మార్చి 19నే ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఇదే రోజున రణ్‌వీర్ సింగ్ నటించిన ‘ధురంధర్ 2‘ కూడా విడుదల కానుండటంతో బాక్సాఫీస్ వద్ద పోటీ నెలకొంది.ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ పాటలు స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. సెన్సార్ పనులు కూడా పూర్తి కావడంతో, ప్రమోషన్ల వేగాన్ని పెంచి, ప్రకటించిన తేదీకి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

# ‘ఇంకా ఏం అనుకోలేదు‘..

## టైటిల్ తోనే ఫుల్ బజ్!




కొన్ని సినిమాలకు టైటిల్ అనౌన్స్ చేసి వెంటనే ఆడియన్స్ లో బజ్ క్రియేట్ అవుతుంది. తాజాగా ప్రకటించిన ఇంకా ఏం అనుకోలేదు అనే సినిమా కూడా అలాంటి ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ గా మారింది. ఆ మూవీ టైటిల్ అనౌన్స్మెంట్ వీడియో విడుదలై సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. ఫన్నీ డైలాగులు, మీమ్ స్టైల్ హ్యూమర్, పాత రోజులను గుర్తు చేసే ఎలిమెంట్స్ తో రూపొందించిన వీడియో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. సాధారణంగా ఒక సినిమా టైటిల్ అనౌన్స్మెంట్ అంటే పోస్టర్ విడుదల చేయడం లేదా చిన్న వీడియోతో చేస్తుంటారు మేకర్స్. అయితే ఇంకా ఏం అనుకోలేదు మేకర్స్.. ఒక ఎంటర్టైన్మెంట్ ప్యాక్డ్ వీడియో తీసుకొచ్చారు. మీమ్స్ తో నిండిన ఫన్నీ సీన్స్, కామెడీ డైలాగ్స్, పాత ఈటీవీ ప్రోగ్రామ్స్ ను గుర్తు చేసే థీమ్ వంటి అంశాలు వీడియోలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా స్వయంగా తమ మీదే సెటైర్లు వేసుకుంటూ చేసిన సీన్స్ ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తుతున్నాయి. ఆ ప్రాజెక్ట్ ను ఈటీవీ విన్ ఒరిజినల్ గా వంశీ నందిపాటి నిర్మిస్తుండగా.. ప్రేక్షకుల అభిరుచులపై ఆయనకు మంచి అవగాహన ఉందని క్లియర్ గా అర్థమవుతుంది. ఆడియన్స్ కు ఏం నచ్చుతుందో అర్థం చేసుకుని అదే తరహాలో ప్రమోషన్స్ ను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. అందుకే ఇప్పుడు టైటిల్ అనౌన్స్మెంట్ సాధారణంగా కాకుండా వినూత్నంగా చేశారు. అంతేకాదు.. ఫస్ట్ గ్లింప్స్ తోనే మూవీపై సూపర్ బజ్ క్రియేట్ చేశారు. అయితే ఇంకా ఏం అనుకోలేదు బ్రోమాంటిక్ కామెడీ మూవీగా రూపొందుతుందని తెలుస్తోంది. ఫ్రెండ్ షిప్, ఫన్నీ మూమెంట్స్, అల్లరి సన్నివేశాలు ప్రధానంగా ఉండనున్నట్లు తెలుస్తోంది

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613